స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సంపుటి 16 సంచిక 257 * హైద్రాబాదు 1—10—1963 మంగళవారం * 4 పేజీలు 7 నయాపైసలు

రెండు నెలల్లోగా 14 మార్లు తబాదిలా

హైద్రాబాద్, సెప్టె 30: గుంటూరుజిల్లా నరసరావుపేట తాలూకాలో రెండు నెలలందు ఒక ప్రాథమిక ఉపాధ్యాయుడు 14 సార్లు తబాదిలా చేయబడినాడు. ఈ జిల్లాను పర్యటించిన ఇండిపెండెంట్ ఎం. ఎల్. ఏ. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఈ విషయాన్ని నేడు తెలిపారు. ఈ ఉపాధ్యాయుని తబాదిలా పత్రికలు కొన్ని ఒకే తడవ సమితి అధ్యక్షుడు, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు చేసిన సంఘటనలుగూడా కలవు. నిధుల అనుసరించి సమితి అధ్యక్షుడు నియామక అధికారి బి. డి. ఓ. కు తబాదిలా చేసే హక్కు ఉంది.

పశ్చిమ బెంగాల్ మంత్రిమండలి కుదింపు

ఇద్దరు మంత్రులు 9 గురు స్టేట్ మంత్రులు

9 మంది డిప్యూటీ మంత్రుల రాజీనామా

కలకత్తా, సెప్టెం 30

పశ్చిమబెంగాల్ గవర్నరు కుమారి పద్మజానాయుడు ముఖ్యమంత్రి సలహాపై ఇద్దరు మంత్రులు అజయకుమార్ ముఖర్జీ శంకర్ దాస్ బెనర్జీ ఏడుగురు స్టేట్ మంత్రులు 9 మంది డిప్యూటీ మంత్రుల రాజీనామాలను ఆమోదించారు.

ఈ రాజీనామాలన్నీ అక్టోబరు 1వ తేదీనుండి అమలులోనికి వస్తాయి పోర్టుఫోలియోలు పునర్ విభజింపబడే వరకు వైదొలగిన ఇద్దరు క్యాబినెట్ మంత్రులు నిర్వహించిన ఇరిగేషన్ ఆర్థికశాఖల ముఖ్యమంత్రే నిర్వహిస్తారు.

ఇప్పుడు పశ్చిమబెంగాల్ మంత్రి వర్గంలో 12 మంది క్యాబినెట్ మంత్రులు నట్టుగురు స్టేట్ మంత్రులు ఉన్నారు.

కామరాజ్ పథకాన్ని అనుసరించి పశ్చిమబెంగాల్ మంత్రిమండలి కుదింపబడింది.

పాకిస్తాన్‌కు చైనా సిమెంటు

కరాచి, సెప్టెం 30

పాకిస్తాన్ చైనాకు ముడిబరువు నారను ఎగుమతి చేసి ఆదేశంనుండి సిమెంటును తెప్పించుకుంటున్నది. పాకిస్తాన్ చేయనున్న ఈ వ్యాపారం రు. 75 లక్షల విలువ గలదిగా ఉంటుంది.

ఢిల్లీలో జనరల్ కాంగ్రెస్

న్యూఢిల్లీ, సెప్టెం 30

లాయర్స్ సుప్రీం సైనిక కౌన్సిల్ చైర్‌మెన్ జనరల్ కాంగ్రెస్ భారత సైనిక ప్రధానాధికారి జనరల్ జె. ఎన్. చౌధురి నేటి మధ్యాహ్న సెంట్రల్ రెక్రియేషన్ క్లబ్‌లో కలిశారు. జనరల్ కాంగ్రెస్ ఆ తర్వాత విదేశవ్యవహారాల ఉపమంత్రి దినేశ్ సింగ్‌ను కలిశారు.

ఇక్కడికి కాంగ్రెస్ వారణాసినుండి వచ్చాడు.

నెల్లూరుకు కేంద్ర ఇరిగేషన్ మంత్రిరాక

నెల్లూరు, సెప్టెం 30

నేడు ఇచ్చటికి వచ్చిన కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి డాక్టరు కె.ఎల్. రావు నెల్లూరు ధర్మల్ విద్యుచ్ఛక్తి స్టేషన్‌ను చూచారు. ఇరిజపాన్ సహాయంతో ఏర్పరచబడింది.

డాక్టరు రావు వెంట ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు కె. వి. నరసింగరావు కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి కమిషన్ సభ్యులు కె.ఎ.ఎన్. నాయరు గూడా నెల్లూరు వచ్చారు. నెల్లూరుజిల్లా పరిషత్తు డాక్టరు రావు, ఎ.సి. సుబ్బారెడ్డి, డాక్టరు గోపాల రెడ్డిగారలకు సన్మానాన్ని జరిపింది.

సిటీ వాటర్ వర్క్స్ శాఖ

మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగించ నిర్ణయం

హైద్రాబాద్ సెప్టెంబరు 31

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సిటీ వాటర్ వర్క్స్‌ను అప్పగించడానికి ప్రభుత్వం నిర్ణయాన్ని తీసుకున్నదని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు మరొకమారు తెలిపారు.

వాటర్ వర్క్స్ శాఖను మున్సిపల్ కార్పొరేషన్‌కు స్వాధీనంచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాని నిర్వహణకుగాను కొంత ధనాన్ని గూడా కేటాయించగలదని ఆర్థికమంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ చేంబర్సు ఆఫ్ కామర్సు అండ్ ఇండస్ట్రీ కాన్ఫెడరేషన్ నేడుజూబ్లీ హాలులో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ ఆర్థిక మంత్రి పైవిధంగా తెలిపారు నగర మేయర్ బనారసీలాల్ గుప్త, డిప్యూటిమేయర్ కె. కొండలరెడ్డి గౌరవార్థం జూబ్లీ హాలులో అల్పాహారవిందు ఇవ్వబడినది.

కాన్ఫెడరేషన్ అధ్యక్షులు కె. సీతయ్యగుప్త, కార్యదర్శి తారాచంద్ అగర్‌వాల్ మేయరు, డిప్యూటి మేయర్‌ను ఆహ్వానించారు.

మేయర్ బనారసీలాల్ గుప్త డిప్యూటీ మేయరు కొండల్ రెడ్డి సముచిత రీతిన సమాధానం చెప్పారు.

60 సంచుల ఎరువు చోరీ

కామారెడ్డి, సెప్టెం 30

జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ గోదాంనుండి 60 సంచుల యూరియా ఎరువు దొంగిలించబడినది. పోలీసు అధికారులు పరిశీలనచేస్తూ వున్నారు. ఈ విధముగా ఎరువుల దొంగతనము జరుగడము ఇక్కడ ఇదే మొదటిసారి అని చెప్పబడుచున్నది.

నాయకత్వ లక్షణాలలో శిక్షణ

గ్రామస్థులకోసం శిక్షణశిబిరాలు

న్యూఢిల్లీ, సెప్టెం 30

కేంద్ర సమాజ వికాస, సహకార మంత్రిత్వశాఖ ఈయేడు మార్చినెల వరకు, గ్రామస్థుల కోసం సుమారు 1,28,000 శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసింది.

వీటిలో 45,292 శిక్షణ శిబిరాలు ఉత్తర ప్రదేశ్‌లో యేర్పాటైనాయి. ఇతర రాష్ట్రాలు వేటిలోనూ యీ శిబిరాలు యేర్పాటు కాలేదు.

1960-61లో గ్రామ సహాయకుల శిక్షణ కార్యక్రమం గురించి నివేదికను సమర్పిస్తూ కార్యక్రమాల సమీక్ష సంస్థ ఆ నివేదికలో, శిబిరాలలో శిక్షణపొందిన వారు మెరుగుపరచబడిన వ్యవసాయ విధానాలను అనుసరించునట్లు చేయటానికీ, వారు గ్రామస్థులకు ఆ విధానాలను బోధించటము ద్వారా ఆ గ్రామస్థులుగూడా వాటిని అనుసరించినట్లుచేయటానికీ సేసినప్పుడు చాలవరకు ఫల ప్రదమైందని తెలిపింది.

ఈ అనుభవంతో ఇప్పుడు గ్రామ, బ్లాకు, జిల్లా స్థాయిలలో గ్రామ సహాయకులకూ, యువజన కార్యకర్తలు-ఇతరులకు వీరందరికొరకు సమన్విత శిక్షణ కార్యక్రమాన్నొకదాన్ని ఏర్పరచాలని తలంచారు.

గ్రామీణ ప్రాంతాలలోని యువకులలో నాయకత్వ లక్షణాన్ని పెంపొందించటానికి కేంద్ర మంత్రిత్వశాఖ గూడా చర్యలు తీసుకుంది. దేశంలో నలుమూలలా యువజన కార్యకర్తలు బాలురు, బాలికలు, యిరువురికీ-మొత్తం 20,000 మందికి శిక్షణయివ్వటానికి ఒక కార్యక్రమాన్ని అమలుపరుస్తున్నారు. గ్రామసేవకులు, గ్రామసేవికుల శిక్షణ కేంద్రాలలో ఈ శిక్షణయిస్తారు. శిక్షణార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోడానికి, సమష్టిగా కార్యక్రమాలపాల నిర్వహించటము ద్వారా అవకాశం సమకూర్చబడుతుంది.

ఇంతవరకూ 224 శిబిరాలు ఏర్పాటయినాయనీ, వాటిలో సుమారు 6000 మంది యువ కార్యకర్తలు శిక్షణ యిచ్చారనీ, రాష్ట్రప్రభుత్వాలనుంచీ, యూనియన్ ప్రాంతాలనుంచి అందిన నివేదికనుబట్టి తెలుస్తున్నది.

ఆత్మహత్య

(గోలకొండ పత్రిక విలేఖరి)

నిజామాబాద్, సెప్టెం 30

ఈమధ్య ఎడ్పల్లి సమీపమున ఒక యువకుడు దరిదాపున ఉన్న చెట్టుకు ఉరిపోసుకొని చనిపోయినాడని వర్తమాన మందినది. ఈ చెట్టు దగ్గరనే ఒక పైకిల్ కూడ ఉన్నదట. ఈ యువకుడు లంగడాపూర్‌కు సంబంధించిన వానిని తెలియ వచ్చినది.

సమాజ వనరులపై సర్వేల నిర్వహణ

20 సంవత్సరాల సమన్విత కార్యక్రమం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30

ప్రణాళికా సంఘం తాలూకు సహజ వనరుల పరిశీలనకు ఘన సర్వేల సమన్విత పరిశీలనకై ఏర్పాటుచేసిన నిర్వహణబృందం 20 సంవత్సరాలలో మొత్తం దేశమంతటా భూమి సర్వే చెయ్యడానికిగాను ఒక కార్యక్రమ సిఫార్సుచేసింది. వివిధ ప్రాంతాల అవసరాలు, అభివృద్ధికిగల అవకాశాలను బట్టి ప్రాధాన్యతాక్రమాన్ని నిర్ణయిస్తూ దశలవారీగా ఈ కార్యక్రమం నిర్వహింపవచ్చునని కూడా ఈ బృందం సూచించింది. దేశంలోగల వివిధ సర్వే సంస్థలకృషి సమన్వయం నిమిత్తము ప్రత్యేకంగా ఒకసంఘాన్ని ఏర్పాటు చెయ్యాలనికూడా ఈ బృంద సిఫార్సు చేసింది. ఈ ఏర్పాటు మూలముగా సర్వేశాఖల సాంకేతిక సిబ్బందిని, దేశంలోని వనరులను పూర్తిగా వినియోగించుకోడానికి వీలుకలుగుతుంది. ప్రణాళికాసంఘం, ఇందుకు సంబంధించిన భారతప్రభుత్వ మంత్రిత్వశాఖలు జాతీయ అట్లాస్ సంస్థ, పట్టణ ప్లానింగు సంస్థలు, వివిధ రాష్ట్రాలనుంచి ఎంచుకొన్న సభ్యులతో ఈ సమన్వయ సంఘం ఏర్పాటుచెయ్యవలసిఉన్నది.

దేశంయొక్క సహజ వనరులకు సంబంధించి సరియైన సర్వేలు నిర్వహించవలసిన అవసరం, అవశ్యకతల విషయంలోనూ, సర్వే సంస్థలను పటిష్ఠపరచడానికి, ఈసర్వేల నిమిత్తం ఆధునిక శాస్త్రీయ సాధన సామగ్రి సమకూర్చటానికి సంబంధించిన విషయాలలోనూ ఈ నిర్వహణ బృందంచేసిన సిఫార్సులను ప్రణాళికా సంఘం ఆమోదించింది.

జర్మనీలోని విదేశ శాస్త్రజ్ఞులు

బాన్, సెప్టెం 30

జర్మన్ ఎకనమిక్ ఎక్స్ఛేంజ్ సర్వీస్ వారి ఆహ్వానాన్నందుకున్న 61 దేశాలకు చెందిన 361 మంది శాస్త్రవేత్తలు ప్రస్తుతము పశ్చిమజర్మనీలో ఉన్నారు వీరిలో మూడు నెలలపాటు ఇక్కడ ఉంటారు.

వీరిలో యువకులు తమ తమ శాస్త్రాలలో ప్రత్యేక శిక్షణ పొందారు. అనుభవజ్ఞులు జర్మన్ విశ్వవిద్యాలయాలతో పరిచయాన్ని పెంచుకొని అక్కడ శాస్త్ర విభాగాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాన్ని కళ్ళారాచూసి తెలుసుకుంటారు.

ఏడు కంపెనీలచే రూ. 5 కోట్లు పెట్టుబడి సేకరణ

ప్రభుత్వ అనుమతి

న్యూఢిల్లీ, సెప్టెం 30

ఒక కేంద్ర ప్రభుత్వ సంస్థతోసహా ఏడు కంపెనీలు కొత్తగా రూ. 5.42 కోట్లు పెట్టుబడి సేకరించుకోడానికి భారత ప్రభుత్వం అనుమతించింది. ఈ ఏడింటిలో ఒకటి తణుకులోని ఆంధ్ర సుగర్సు కెమికెల్సు కంపెనీ. ఈ కంపెనీ మరో రు. 10 లక్షల మూలధనం సేకరిస్తుంది. ఒక్కొక్కటి పది రూపాయల విలువగల 10,000 సమాన షేర్ల అమ్మకం ద్వారా ఈ కంపెనీ ఈకొత్త పెట్టుబడి సేకరిస్తుంది. ఈ పెట్టుబడి కాస్టిక్ సోడా తయారికి వినియోగించబడుతుంది.

బిహార్ మంత్రివర్గ నిర్మాణంపై ఢిల్లీ మంతనాలు

న్యూఢిల్లీ, సెప్టెం 30

బిహార్ ముఖ్యమంత్రి పదవికి ప్రతిపాదించబడిన్న శ్రీ కె. బి. సాహే ఈ ఉదయం ఇక్కడ అరంగటసేపు రహస్యంగా శ్రీ బి. సి. పటేల్‌తో చర్చలు సాగించారు.

శ్రీ బి. సి పటేల్ నాయకత్వానికి పోటీచేసి ఓడిపోయిన విషయం పాఠకులెరిగినదే.

ఈ చర్చలు నూతన మంత్రివర్గ నిర్మాణాన్ని గురించేనని భావించబడుతున్నది.

కాంగ్రెసు అధ్యక్షుని తరఫున ఒక టెలిఫోన్ సందేశం పంపబడి శ్రీ బి. సి. పటేల్ ఢిల్లీకి రావించబడ్డారు. బిహార్ మంత్రివర్గంలో ఉండవలసిన మంత్రుల పేర్లను నిర్ధారించేందుకు కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డువారు ఈ రాత్రే సమావేశమవుతున్నారు.

శ్రీ పటేల్‌తో చర్చలు జరిపేముందు శ్రీ కృష్ణవల్లభసాహేతన వర్గానికి చెందిన శ్రీ ఎం. పి. సిన్హా, శ్రీ సత్యేంద్ర నారాయణ సిన్హాలతో కూడా ఒక గంటపాటు చర్చలు సాగించారు.

నేటి ఉదయం శ్రీ సాహే హోం మంత్రి శ్రీ నందా, శ్రీ ముఖర్జీ, శ్రీమతి ఇందిరాగాంధీలను కూడా కలిశారు ప్రధాని నెహ్రూతో కూడా ఆయన చర్చించగలరు.

మలక్‌పేట మహిళా సమాజ 5వ వార్షికోత్సవమందు ప్రదర్శనకు శ్రీమతి రాజకుమారి శ్రీ నగేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీమతి నాగరత్నమ్మ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.

మధ్యప్రదేశ్ లో క్రొత్తమంత్రిమండలి ఏర్పాటు

ఆరుగురు పాతమంత్రులకు మిశ్రా మంత్రి వర్గంలో స్థానం

భోపాల్, సెప్టెంబరు 30

ద్వారకా ప్రసాద్ మిశ్రా నాయకత్వంలో మధ్యప్రదేశ్ మంత్రి వర్గం నేటి సాయంత్రం ప్రమాణ స్వీకారాన్ని చేసింది.

మధ్యప్రదేశ్ గవర్నరు పాచ్. వి. పటాస్కరు రాజభవన్‌లో ఈ మంత్రిమండలి యొక్క 12 మంది మంత్రులు 8 మంది స్టేట్ మంత్రులచే ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ మంత్రులకు ఏయే ప్రభుత్వ శాఖలు ఇవ్వబడినది రేపు వెల్లడిచేయబడుతుంది.

మధ్యప్రదేశ్ నూతన మంత్రి వర్గములో ద్వారకా ప్రసాద్ మిశ్రా (ముఖ్యమంత్రి) శత్రుఘ్నాధ్ శుక్లా, డా॥ శంకర్‌దయాళ్ శర్మ, మిశ్రీలాల్ గంగ్వానాథ్, నివి ప్రభావిడు, రాజాసరేశ చంద్రసింగు, గజేశ్‌రామ్ అనంత్, రాణి పద్మావతి, నరసింగ్ రావు దీక్షిత్, గోవిందు నారాయణ సింగు, గుల్షరు అహ్మదు, గౌతమ్ శర్మ ఉన్నారు. ఇక స్టేటుమంత్రులు:- సజ్జన సింగు విష్ణారు, వసంతరావు యు. కె. డా॥ రామ్‌చరణ్ రాయ్, అర్జున్‌సింగు, కె. బి. ఎల్. గురు, మరమానందు పటేల్, ఆర్. పి. శర్మ, వేదురామ్ ఉన్నారు. ఈ మంత్రి వర్గంలో మండలాయ్ మంత్రివర్గంలోని ఆర్గురు మంత్రులు ఉన్నారు.

కామరాజ్ పథకం అధికమేలును కల్గిస్తుంది

ప్రధాని నెహ్రూ అభిప్రాయం

లక్నో, సెప్టెం 30

కామరాజ్ పథకాన్ని తానే ఆలోచించి దానిని కామరాజ్ ద్వారా అమలులోనికి తెచ్చి తన వ్యతిరేకులను తొలగించివేసినటుల చేయబడిన ఆరోపణలను ప్రధాని నెహ్రూ నేడు ఖండించారు.

ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ కామరాజ్ పథకం తొలుత మద్రాసుకై అలోచింపబడినదని కాని దానిని ఏ. ఐ. సి. సి. ఆమోదించి పూర్తి సంస్థకు అమలు పరచరలచిందని దీని అమలులో ఉత్పన్నమయ్యే ఇబ్బందుల తాము ఎదుర్కొనుమని ప్రధాని అన్నారు. కామరాజ్ పథకం కీడుకన్నా మేలునే అధికంగా కలిగిస్తుందని అభిప్రాయపడినారు. కాంగ్రెస్‌లోగల ముఖ్యతత్వాలను, విభేదాలను తగ్గించగలదని ఆశించారు.

ఏ. ఐ. సి. సి. తమ రాజీనామానే ఆమోదిస్తే బాగుండి పోయేదని కాని అవిధంగా చేయలేదని పార్టీసేవకులు కొందరు అగ్రనాయకుల ఏరే బాధ్యతను కాంగ్రెసు కార్యవర్గం తమపై ఉంచినదని కామరాజ్ పథకం మనదేశంలోనే కాక బయటకూడా ఆసక్తిని కలిగించినదని అన్నారు.

వందలాది నీగ్రోల అరెస్టు

దక్షిణ కరోలినా, సెప్టెం 30

నిన్న ఇక్కడ జరిగిన ప్రదర్శనల ఫలితగా నేడు వందలాది నీగ్రోలు అరెస్టు చేయబడ్డారు.

గత రాత్రివరకు మొత్తం 800 మంది నీగ్రోలు అరెస్టు అయ్యారు. 162 మంది ప్రదర్శకులను అరెస్టు చేసినందుకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ నిన్న ఉదయం ఊరేగింపుతీసిన వారిలో 75 మందిని అరెస్టు చేశారు. పిల్లలు. వారిని అరెస్టు అయిన వారిలో 25 మందివెంటనే విడుదల చేశారు.

కాంగో పార్లమెంటు రద్దు

లియోపాల్డువిల్లి, సెప్టెం 30

కాంగో పార్లమెంటును రద్దుచేస్తూ ప్రెసిడెంట్ జోసెఫ్ కసావుబు ఒక ఉత్తర్వుచేశారు జీవితపు అన్నిరంగాలకు చెందిన ప్రతినిధులతో ఒక కమిషన్‌ను కాంగోకు ముసాయిదా రాజ్యాంగాన్ని సిద్ధం చేయుటకు నియమిస్తానని ఈ రాజ్యాంగ పై రెఫరెండం ద్వారా ప్రజాభిప్రాయం తీసుకోబడుతుందని కసావుబు తెలిపారు.

ఆసియా పశ్చిమ పసిఫిక్ పరిస్థితులు

జపాన్ ఆస్ట్రేలియా ప్రధానులచే ఆందోళన వ్యక్తీకరణ

కాన్‌బెరా, సెప్టెం 30

ఆసియా మరియు పశ్చిమ పసిఫిక్ ప్రాంతంలోగల పరిస్థితులపై జపాన్, ఆస్ట్రేలియా ప్రధానులు నేడు తమ ఆదుర్దాను వ్యక్తంచేశారు. ప్రపంచపు ఈ ప్రాంతంలో శాంతి ఆర్థిక ప్రగతి సాధనకు ఈ రెండు దేశాలు సన్నిహితంగా సహకరించాలనిఅంగీకరించారు.

జపాన్ ప్రధానిహయాటో ఇకెడా, ఆస్ట్రేలియా ప్రధాని సర్ రాబర్టు మెన్‌జీస్ సంప్రదింపుల అనంతరం విడుదల చేయబడిన సంయుక్త ప్రకటనలో పైవిధంగా తెలపబడినది.

ఆస్ట్రేలియా, జపాన్‌లు మలేషియా ఫెడరేషన్ సిద్ధాంతాన్ని అహ్వానించాయని ఆసియా పశ్చిమ పసిఫిక్ ప్రాంతంలో ఈ రెండు దేశాలు తమ బాధ్యతలను గ్రహించాయని ఈ ప్రకటనలో పేర్కొనబడినది. ఆస్ట్రేలియా, జపాన్‌లు కొలంబో ప్రణాళికద్వారాను ఇతర విధాల ఆగ్నేయ ఆసియా ఆర్థికాభివృద్ధికి పథంగా తోడ్పడాలో ఈ ఇద్దరు ప్రధానులు చర్చించారు. అంతర్జాతీయ పరిస్థితినిగూర్చి భయ దేశాల స్నేహసంబంధాల పెంపొందింపచేయడంగూర్చి వీరు చర్చించారు.

శ్రీమతి సిరిమావో బండారు నాయకే

న్యూఢిల్లీ, సెప్టెం 30

సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే కైరో వెళ్లుతూ అక్టోబరు 7వ తేదీన మద్రాస్ బొంబాయిల మీదుగా ప్రయాణిస్తుంది.

కైరోకు బయలుదేరేముందు బొంబాయిలో శ్రీమతి బండారు నాయకే 3 గంటలు ఆగుతుంది.

ఇండియా షిప్పింగ్ కార్పొరేషన్

1961-లో రు. 1.323 కోట్ల లాభం

బొంబాయి, సెప్టెంబర్ 30

ప్రపంచ వ్యాప్తంగా నౌకాయాన పరిశ్రమ పరిస్థితులు బాగులేకున్నా 1962-63 సంవత్సరంలో భారత నౌకాయాన వ్యవహారాల కార్పొరేషన్ రు. 1.323 కోట్ల నికరపు లాభాన్ని సంపాదించిందని కార్పొరేషన్ 13వ వార్షిక సమావేశంలో దీని చైర్మన్ ఆర్. ఎల్. గుప్తా ఈ అంశాన్ని వెల్లడిస్తూ ఇది 1961-62 సంవత్సరంలో ఈ కార్పొరేషన్ సాధించిన లాభకన్నా 24 శాతం అధికమని తెలిపారు. 1961-62 లో ఈ కార్పొరేషన్ గడించిన ఆదాయం రు. 1,67,00,000.

సెకండ్‌హాండ్ కారులకు గిరాకీ

డనల్‌డర్ఫ్, సెప్టెం 30

జర్మనీనుండి వివిధ దేశాలకు సెకండ్‌హాండ్ కారుల ఎగుమతి గిరాకీ ఎక్కువైంది. డనల్‌డర్ఫ్‌లో ఇటీవల ఈ కార్లకు ప్రపంచములోని నాలుగు మూలలకు ఎగుమతి చేయటానికి ఒక కేంద్రాన్ని స్థాపించటం జరిగింది.

వీరు దేశములోని సెకండ్‌హాండ్ కారులన్నిటినీకొని ఇతర దేశాలకు ఎగుమతి చేస్తారు. చాలా దేశాలు పోటాపోటీ చేసి కార్లకోసము ఎగబడుతున్నాయి. వ్యాపారముగూడా లాభదాయకముగా ఉంది. కారణముగా ఈ సంస్థవారు పశ్చిమ జర్మనీ ప్రభుత్వాన్ని ఆర్థిక సహాయం కోరారు.

ఆసియా దూరప్రాచ్య దేశాల వ్యవసాయ నిపుణులు

ఢిల్లీలో పదిరోజుల సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెం 30

ఆసియా దూరప్రాచ్యదేశాల వ్యవసాయ పథకాల నిపుణుల పదిరోజుల సమావేశానికి భారత ఆహార వ్యవసాయ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ, ఆసియా దూరప్రాచ్య ఆర్థిక కమిషన్ కలసి ఏర్పాటుచేస్తున్న ఈ సమావేశానికి ఇండియా, ఇండోనేషియా, మలేషియా, పాకిస్తాన్, జపాన్, యునైటెడ్ స్టేట్సు మరియు ఈ రెండు సంస్థల ప్రతినిధులు హాజరవుతున్నారు.

ఈ దేశాల ప్రతినిధులు ఈప్రాంతం ఆర్థికంగా గడించిన అభివృద్ధి, వ్యవసాయ సరుకులడిమాండు, వ్యవసాయ సరుకుల ఉత్పత్తి వీని వాణిజ్యాన్ని గూర్చి పరిశీలిస్తారు

కాశ్మీర్ యుద్ధవిరమణ రేఖ వెంట పాక్ కాల్పులు

ఒక భారతీయుని మృతి, ముగ్గురికి గాయాలు

జమ్మూ, సెప్టెం 30

ఇక్కడికి 45 మైళ్ళ దూరములో యుద్ధవిరమణ రేఖపై గల బాంబ్ ప్రాంతమందుగల మోయక్ గ్రామంపై పాకిస్తానీలు సాగించిన కాల్పులవల్ల ఒక భారతీయుడు మరణించాడు ముగ్గురికి గాయాలు తగిలాయి.

కొన్నిరోజులక్రితం ఇదే ప్రాంతమందు కొందరు పాకిస్తానీలు ప్రవేశించి ఇద్దరు భారతీయుల చంపారు.

మెంధార్ వద్ద గడచిన కొన్ని రోజులనుండి భారతగస్తీ కేంద్రంపై పాకిస్తాన్ సరిహద్దు సైనికులు నిరంతరముగా కాల్పులు జరుపుతున్నారట.

యుద్ధవిరమణ రేఖ వెంట పాకిస్తాన్ సాయుధ రజాకార్లు కల్లోలాలు సాగిస్తున్నారట.

న్యూఢిల్లీ, సెప్టెం 30

స్విట్జర్‌లాండ్‌లోని టిబెటు దేశీయుల సహాయక సంస్థ తమ దేశంలో వెయ్యి మంది టిబెటియన్ల పునరావాసానికి ఏర్పాట్లు చేస్తున్నది. స్విస్ రెడ్ క్రాసు సంస్థ సహాయంతో వీరి పునరావాసం జరుగుతుంది.

నేడే చూడండి! నేడే చూడండి!

నృత్య, గీత, ఇంద్రజాలములతో విశేషము నిచ్చు చిత్రం.

పాతాళభైరవి

(క్రొత్త కాపి) (తెలుగు)

తా: ఎస్. టి. రామారావు, మాలతి, ఎస్. వి. రంగారావు, రేలంగి.

నాజ్ టాకీస్

కామారెడ్డి, (నిజామాబాద్ జిల్లా)

PAY-DAY IS SAVINGS DAY

Purchase

FASHIONS CONCESSION COUPONS

DISCOUNT 10%-15%-20%

FROM ANY BRANCH OF

FASHIONS ELECTRIC DRY-CLEANERS

పెండ్లికన్నముండు

పెండ్లి తరువాత నైన మీ కెట్టికారణము వల్ల నైన స్త్రీ పురుష సంబంధము లైన గుట్టు భోగములు వచ్చిన యెడల 42 సం॥ లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (G VT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యవ్వనమును, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. షరా! ఆదివారము నాడు కూడా తెరువబడియుండును.
సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి సాయంత్రము 9 వరకు.
మేనేజర్ కుల్దీప్ మెడికల్ హోల్ (1947 స్థాపితము)
శాంపల్లి చమన్, సయీదియాలాజ్ ఎదుట, పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్ - (ఆం. ప్ర.)

4 వ సంయుక్త వారం
రావల్ ఫిల్మ్స్:
దిల్ హి తో హై

★ రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, నజీర్‌హుసేన్, సచిత్ ఛటర్జీ, లీలా చిట్నీస్, బాబులు, పద్మినీ ప్రియదర్శిని, ఆగ.
దర్శకత్వం:
పి. ఎల్. సంతోషి, సి. ఎల్. రావల్
సంగీతం: రోషన్. పాటలు: సాహిర్.
జమ్‌ఖుద్ నటరాజ్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30
—ఉషా ఫిల్మ్స్ విడుదల.

12 వ వారం!

ప్రతిరోజు 2-45, 6-00 & 9-30 గం॥

శోభకృత్ సం॥ అధిక ఆశ్వయుజ శు॥ తృతీయాదౌ సా॥ 4-13 శతభిషం ప॥ 8-54 రా॥ వ॥ 9-46 మే॥ 11-14 వరకు
(శాలివాహన శకము: 9-7-1885)
1-10-1963 మంగళ వారము

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
1 అక్టోబరు 1963
మంగళవారము

ప్రధాని శ్రీ నెహ్రూ ఉద్బోధ

—(o)—

లక్నో విశ్వవిద్యాలయపు విద్యార్థుల సభలో ప్రసంగించుచు రెండురోజుల క్రిందట భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అంతఃకలహాల ప్రమాదాన్ని గురించి హెచ్చరించినారు. లక్నో విశ్వవిద్యాలయ విద్యార్థుల సభలో ప్రసంగించుచు ప్రధాని శ్రీ నెహ్రూ మూడు నాలుగురోజుల క్రిందట అలహాబాద్‌లో జరిగిన విద్యార్థుల అల్లరులనుగూడ ప్రస్తావించినారు. ఒక వ్యక్తి తప్పటడుగు వేసినచో, అతని అడుగుజాడలలోనే యితరులు గూడ తప్పటడుగులు వేసి తీరని నష్టాన్ని కలిగించే "గాలిదాటు" మన స్తత్వాన్ని, అలహాబాద్ విశ్వవిద్యాలయపు విద్యార్థుల అల్లరులను గురించి మాట్లాడుచు శ్రీ నెహ్రూ ఉదాహరించినారు ప్రపంచము మారుచున్నదని, ప్రపంచముతో పాటు మారినవారే పురోభివృద్ధిని సాధించగలరని, అభ్యుదయ పథము నుండి ప్రక్కదారు పట్టినవారు వెనుకబడిపోగలరని లక్నోవిద్యార్థులసభలో ప్రధాని శ్రీ జవహర్లాల్ స్పష్టీకరించినారు. భవిష్యత్తు భారాన్ని తమ భుజస్కంధాలమీద మోయడానికి తగినట్లుగా తయారు కావడానికి విద్యార్థులు మారుతున్న ప్రపంచాన్ని సరిగా అవగాహన చేసుకొనవలసి యున్నదని శ్రీ నెహ్రూ విశదీకరించినారు.

లక్నో విశ్వవిద్యాలయ విద్యార్థులసభలో ప్రసంగించుచు మనదేశములోని మరొక ముఖ్యమయిన బలహీనతను శ్రీ జవహర్లాల్ నెహ్రూ పట్టి చూపినారు; శ్రీ నెహ్రూ అభిప్రాయపడినట్లు మన దేశ ప్రజలలో ఉత్సాహమున్నది. కాని యీ ఉత్సాహము క్రమశిక్షణాయుతమైనది కాదు. క్రమశిక్షణాయుతమైన, స్థిరమైన ఉత్సాహము లేని కారణమున అనేకమైన చిక్కులు కలుగుచున్నవి. ఇందుకు నిదర్శనముగా ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ లక్నో సభలయందు ఉత్సాహరించిన రెండు మూడు విషయాలనే పేర్కొనవచ్చును; కమ్యూనిస్టు చైనా దురాక్రమణ ఫలితముగా దేశములో యెన్నడును లేని సమైక్యత, చైతన్యము యేర్పడినవి. అయితే యివి యెక్కువ కాలము నిలువతేదు; కొద్ది నెలలలోనే తిరిగి అంతర్గత కలహాలు, అనైక్యత పొడచూపినవి. మన దేశములో క్రమశిక్షణాయుతమైన ఉత్సాహము లేదని చెప్పడానికి యిటీవల కామరాజ్ పథకాన్ని గూడ నిదర్శనముగా పేర్కొనవచ్చును నెలరోజుల క్రిందట అఖిలభారత కాంగ్రెసు కమిటీ సమావేశమునందు కామరాజ్ పథకాన్ని ప్రతిపాదించినప్పుడు కాంగ్రెసువాదులు యెక్కడలేని ఉత్సాహాన్ని వెల్లడిచేసినారు. అయితే కామరాజ్ పథకమును అమలుజేయుట ప్రారంభించిన తరువాత మొట్టమొదటి ఉత్సాహము గాని, త్యాగ బుద్ధి గాని కనుపించుట లేదు. కామరాజ్ పథకము ఆశయానికి వ్యతిరేకముగా పెక్కు రాష్ట్రాలలో పదవుల కొరకు ప్రాకులాటలు, కుమ్ములాటలు జరుగుచున్నవి. అంతేగాక కొందరు ప్రముఖ కాంగ్రెసు నాయకులలో కామరాజ్ పథకము ప్రకారము పదవులు పోయినందుకు అసంతృప్తి రగులుకున్న సూచనలు కనిపించుచున్నవి.

ఏది యెటులున్నప్పటికిని అంతర్గత కలహాలు యెంత మాత్రమును సహించదగినవి కావు. భారతదేశపు చరిత్రను పరిశీలించినచో అడుగడుగునా అంతర్గత కలహాల వలన అపారమైన హానికలిగినట్లు తెలియగలదు. మనకు బాహ్యశత్రువు కంటెను ప్రమాదకరమైనది అంతర్గత శత్రువు. ఇది విస్మరించరాని సత్యము. ఒకవైపున కమ్యూనిస్టుచైనా, పాకిస్తాన్ రెండును మన మీద కత్తికట్టియున్నవి. కమ్యూనిస్టుచైనా, పాకిస్తాన్‌ల ప్రమాదాన్ని మరచిపోయి ప్రభుత్వాన్ని విమర్శించడము, అంతర్గత కలహాలను సృష్టించడము మన బలహీనతకు చిహ్నమని శ్రీ నెహ్రూ అభిప్రాయపడినారు. ఇది చాలా తీవ్రమైన బలహీనత; కేవలము రాజకీయాలపు పాధాన్యత నిచ్చుట వలన యిట్టి విషపరిణామాలు కలుగుచున్నవి. శ్రీ నెహ్రూ లక్నో సభలో పునరుద్ఘాటించినట్లు మతము, రాజకీయాలు రెండును యీనాటి ప్రపంచములో ప్రధానమయిన పాత్రను వహించజాలవు; మతము, రాజకీయాలస్థానమును సైన్సు, ఆధ్యాత్మికత ఆక్రమించవలసి యున్నవి.

"సులభా నామము సంస్కృతి పొలమొల్లక తిరుగుటయును భూలోక వరాకల రూపనేటి కిచ్చట నిలిచెద నీవు మునిసేవనీయుండ వగుటన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
1 అక్టోబరు 1963
మంగళవారము

వన్యమృగ సంరక్షణ సప్తాహం:

భారతదేశ వన్యజీవజాలం

భారతదేశమహత్తరజాతీయ సంపదలో జంతుపుష్పసంపదలు ముఖ్యమైనవి. మొత్తమీద 500 జాతుల జంతువులు, 3000 రకాల పక్షులు, యింకా పలు రకాల చేపలు, పాకేజంతువులు వున్నాయి. వన్యజీవ సంపదలో ఆఫ్రికా తర్వాత భారతదేశానిదే అగ్రస్థానం.

భారతదేశంలోని రమణీయమైన అరణ్యాలలో మృగరాజు అయిన సింహం, ఒంటికొమ్ము ఖడ్గమృగము లాంటి కొన్ని అపరూపమైన జంతువులు తిరుగాడుతూవుంటాయి. నల్లచెవులపిల్లి మన అరణ్యాలలో ఒక ప్రత్యేకాకర్షణ. అది ఎంతో వయ్యారం వొలకపోస్తూ గెంతుతూవుంటే చూడముచ్చటగా వుంటుంది. మచ్చలజింక, నీలి ఎద్దు, నాలుగు కొమ్ముల జింక, ఎలుగుబంటి అపరూపమైనజంతువులే.

ఈ వన్యజీవజాలం దేశంలో ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రకం కన్పిస్తాయి. హిమాలయ ప్రాంతంలో అనేక రకాల మేకలు, గొర్రెలు, నల్లఎలుగుబంట్లు, బూడిదరంగు ఎలుగుబంట్లు, మచ్చుపులులు, చిరుతపులులు కన్పిస్తాయి. గంగా - సింధుమైదాన ప్రాంతంలో పెద్దపులులు, చిరుతపుల్లు, కణుజులు, నల్లచెవుల పిల్లులు, నీలి ఎద్లు వున్నాయి. దక్కను ప్రాంతములో అడివి దున్నలు, ఎలుగుబట్లు, కణుజులు, మచ్చులేళ్ళు, ఏనుగులు, పెద్దపులులు వున్నాయి.

రకరకాల పక్షులు

జంతువులలో కంటే పక్షులలోని రకాలే ఎక్కువ. సర్వసామాన్యమైనవి కాకులు, పిచ్చుకలు, వానకోయిలలు, అవి ఎక్కడ బడితే అక్కడ కోకొల్లలుగా వున్నాయి. మైనాపక్షి, బుల్‌బుల్‌పక్షి, చిలుకలు, డేగలు, తేనెపక్షులు మొదలైనవి వాటి తర్వాత వస్తాయి. పాటపాడేపక్షులలో కోయిల, భరతపక్షి, బుల్‌బుల్‌పక్షి ముఖ్యమైనవి. కొండ ప్రాంతాలలో వుండే మైనాపక్షి అచ్చంగా మనం మాట్లాడినట్లే మాట్లాడుతుంది.

సరస్సులలో, కాలువలలో మొగ, ఆడబాతులు ఎక్కువగా కన్పిస్తాయి. చకోర పక్షులు, బంజరు భూములలోనూ, నదీ ప్రాంతాలలోనూ విహరిస్తూ వుంటాయి. ఉల్లముపిట్ట, బుర్రుపిట్ట, అడివికోడి, మొదలైనరకరకాల పక్షులనేకం వున్నాయి. లకుముకిపిట్ట, ఇరెతపక్షి, నారాయణపక్షి, కొంగ, నెమలి ఎంతో ఆకర్షణీయంగావుంటాయి. మద్రాసుకు చేరువలోని వేదతంగాళ్‌లోనూ, మైసూరుకు చేరువలోని శ్రీరంగపట్టణంలోనూ, భరత్‌పూర్‌కు సమీపంలోని కోరుల్ దేవ్ ఘనాలోనూగల పక్షుల సంరక్షణ కేంద్రాలలో పై వాటిలో కొన్నింటిని పరిశీలించవచ్చును.

ఇటీవల మన జంతువులు, పక్షులలో కొన్ని అంత ఎక్కువగా కన్పించడం లేదు. రెండు కొమ్ముల ఖడ్గమృగాలు, చిరుతపులులు అసలువస్తు చిపోయాయా అనిపిస్తోంది. సింహంజాతి, కస్తూరిమృగాలు, కాశ్మీర్ దుప్పి, మచ్చుపిల్లి, ఆడివి గాడిద, కురువపంది జాతులు కూడ త్వరత్వరగా హరించి పోతున్నాయి. పక్షులలో కంకణపక్షి, బంగారుకోగ, తెల్లరెక్కల అడవి జాతులు కూడ అపరూపమై పోతున్నాయి. చెమ్మలుకూడ విపరీతంగా నశించిపోతున్నాయి.

సంరక్షణ కేంద్రాలు

వన్యజీవజాలసంరక్షణకుదేశవ్యాప్తముగా ఉద్యానాలు, సంరక్షణ కేంద్రాలు నెలకొల్పడం జరిగింది. ఇరవయ్యొక్కజాతుఉద్యానాలు, మూడు జాతీయ పార్కులకు తోడు ఈ నాడు 15,275 చదరపు కిలోమీటర్ల మేరకు 80 వన్యజీవజాల సంరక్షణ కేంద్రాలున్నాయి.

భారత ప్రభుత్వం న్యూఢిల్లీలో కూడా ఒక జంతుప్రదర్శనశాలను నిర్మిస్తోంది. ఉత్తరాదిలోవున్న వన్యజంతు సంరక్షణాలయాల దెహ్రాడూన్‌కు సమీపానవున్న రాజాజీ వన్యజంతు సంరక్షణాలయంలో ప్రసిద్ధికెక్కింది. పశ్చిమబెంగాలులో జల్దాపార వన్యజంతు సంరక్షణాలయంఖడ్గమృగాలూ, కణుజులూ, మొరిగేలేళ్లు, ఆడివి పందులకూ ప్రసిద్ధి. అస్సాంలో కజీరంగ వన్యజంతు సంరక్షణాలయపు చిత్తడి నేలలలో ఖడ్గమృగాలు హెచ్చుగా కానవస్తూవుంటాయి. అస్సాంలోనే మోనాస్ వన్యజంతు సంరక్షణాలయం అడవులలో భారతదేశపు అడివిదున్నలు తిరుగుతూ వుంటాయి. శ్రీనగర్‌కు సమీపాన దాచిగాం వద్దవున్న వన్యజంతు సంరక్షణాలయం కాశ్మీరు దుప్పులకు నిలయం.

నాగపూర్‌కు దక్షిణాన తాడోబా వద్దగల వన్యజంతు సంరక్షణ కేంద్రం కూడా పేరుగన్నదే. చేకుచెట్లు విస్తారంగాగల పెద్దఅడవి అది. అక్కడపెద్దపులులు హెచ్చుగాతిర్గుతూవుంటాయి.

పూర్వసౌరాష్ట్ర రాష్ట్రంలోని గిర్ అడవి భారతదేశపు సింహాల నెలవు ఒకప్పుడు భారతదేశపు ఉత్తర, పశ్చిమ ప్రాంతాలలోని అడవులలోనుదక్షిణాన నర్మదానది వరకూగల అడవులలోనూ సింహాలు విరివిగా తిరిగేవి. కాని యిప్పుడు గిర్ అడవిలోతప్ప మరెక్కడా సింహాలు లేవు.

కేరళలో పెరియార్‌లోగల వన్యజంతు సంరక్షణ కేంద్రం దేశములోని అత్యంత సుందరమైన వన్యజంతు సంరక్షణ కేంద్రాలలో ఒకటి. ప్రకృతి శోభకు అది పెట్టింది పేరు. ఆ కేంద్రంలో దాదాపు 914 మీటర్ల ఎత్తున ఒక సరస్సు వుంది. దానిచుట్టూ చెట్లు దట్టముగా పెరిగిన ఆకుపచ్చని కొండలు ఉన్నాయి. ఆ సరస్సులో సాయంవేళల నావలో తిరుగుతూ ఆ సరస్సు చుట్టు ప్రక్కలకమ్యాలలో వన్యజంతువులు దప్పిక తీర్చుకునే దృశ్యము చూడాలేగాని, వర్ణించ వీలులేదు.

మద్రాసు రాష్ట్రంలో మదుమలై వన్యజంతు సంరక్షణ కేంద్రంలోనూ, మైసూరు రాష్ట్రంలో బందిపూరు వన్యజంతు సంరక్షణ కేంద్రంలోనూ ఏనుగులూ, ఎనుబోతులూ, కణుజులూ, ఆడివి కోతులూ విరివిగా ఉన్నాయి.

ఇక, జాతీయ జంతుప్రదర్శనశాలలలో ముఖ్యంగా పేర్కొనదగినవి యివి: ఉత్తరప్రదేశ్‌లోని కార్బెట్ జంతుప్రదర్శనశాల, మధ్యప్రదేశ్‌లో శివపురి జంతుప్రదర్శనశాల, కానావా జంతుప్రదర్శనశాల, కార్బెట్ జంతుప్రదర్శనశాలలో సాల వృక్షాలు హెచ్చుగా వున్నాయి. వసంత ఋతువులో యీ ప్రదర్శన కేంద్రం ప్రకృతి సౌందర్యం మనోహరంగా వుంటుంది. ఈ ప్రాంతంలో తిరిగే ముఖ్యమైనవన్యజంతువు పెద్దపులి.

శివపురి జంతుప్రదర్శన కేంద్రంలో ముఖ్యమైన వన్యజంతువు లివి: పెద్దపులులు, భారతదేశపు జింకలు, కణుజులు, అడివి కోళ్లు.

కానావా ప్రదర్శన కేంద్రములో లేళ్ళు, నీలి ఎద్దులూ, పెద్ద పులులూ, చిరుతపులులూ, అడివి కుక్కలు-మొదలైన జంతువులకు తోడు పలు రకాల పక్షులు కూడా వున్నాయి.

ఈ వన్యజంతు సంరక్షణ కేంద్రాలనూ, జాతీయ జంతు ప్రదర్శనశాలలనూ సందర్శించే వారికి సహజ పరిస్థితులలో తిరుగాడే వన్యజంతువుల ఫొటోలు తీయడానికి కూడా సౌకర్యాలున్నాయి.

సంరక్షణ పద్ధతులు

దేశంలో పిల్లలకు పాలిచ్చే 500 రకాల జంతువులు, 3000 రకాల పక్షులు, 30,000 రకాలకు పైచిలుకుగా పేరు తెలిసిన క్రిమికీటకాలు ఉన్నాయి. వీటితోడు అనేక రకాల చేపలు, ప్రాకేజంతువులు ఉన్నాయి. ఇవికాక భూమిపైనా, నీళ్లలోనూ ఉభయచారి సంచరించే జంతుజాలం ఉన్నది.

వన్యజంతు పరిరక్షణకృషిలో ఎనుగుల్యే పెద్ద ఆటంకం ఈ కృషి ప్రాధాన్యము తెలియకపోవడమే. ప్రకృతిలో వ్యత్యాసాలు తొలగించడంలో ఇవి తోడ్పడతాయి. ఈ విషయంలో వన్యజంతువులకు చెప్పుకోదగిన గొప్ప ప్రాముఖ్యం ఉన్నది. ఉదాహరణకు-అడవులలో జింకలు, పందులు, దుప్పుల సంఖ్య విపరీతముగా పెరిగిపోకుండా ఉండడానికి పెద్దపులులు అవసరము. అవి లేకపోతే జింకలు, పందులు వీటి సంతతి పెరిగిపోయి అడవులలో అడ్డదిడ్డంగా ఇష్టమొచ్చినట్లు పెరిగే గడ్డి, మొక్కలు తిన్నంతతిని, తొక్కివేయడానికి అవసరం. ఈ మొక్కలు ఇలా నశిస్తే వాటిస్థానే మరింతమంచి మొక్కలు, చెట్లుపెరగడానికి అక్కడ స్థలం దొరుకుతుంది. పంటలకు తెగుళ్లు తెచ్చే ఎన్నో రకాల క్రిమికీటకాల సంహారానికి పక్షులు ఎంత అవసరమో వివరించనక్కర్లేదు.

జంతుజాలం, వృక్షజాలం ఈ రెండూ కలిసిమెలిసి ఉంటాయి. కలిసి అభివృద్ధి చెందుతాయి. ప్రకృతిలో ఇవి రెండూ విడివడని జంటగా భాసిస్తాయి. ఇవి రెండూ కలిసి మానవుడు జీవించటానికి చక్కని వాతావరణం కల్పిస్తాయి. ఇవి రెండూ లేకపోతేమానవుడు జీవించడమే కష్టం.

వన్యజంతు పరిరక్షణ కృషిలో ముఖ్యమైన మొట్టమొదటి చర్యగా 1952లో వన్యజంతుపరిరక్షణ వ్యవహారాల భారతీయ మండలి ఏర్పాటు చెయ్యడం జరిగింది. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రస్థాయిలో ఇటువంటి మండళ్ళనే ఏర్పాటు చేశాయి. ఈ మండళ్లు ఈ రంగములో గణనీయమైన కృషిచేశాయి.

జాతీయ ఉద్యానాలు

దేశంలో అన్ని ప్రాంతాలలోనూ వివిధ రాష్ట్రప్రభుత్వాలు అనేక జాతీయ ఉద్యానవనాలు, వన్యజంతు సంరక్షణకేంద్రాలు ఏర్పాటుచేశాయి. ఉత్తరప్రదేశ్, బీహారు, బొంబాయి రాష్ట్రాలలో చెరి ఒక జాతీయ ఉద్యానవనం, మధ్యప్రదేశ్‌లో రెండు జాతీయ ఉద్యానవనాలు ఏర్పాటయినాయి. వివిధ రాష్ట్రాలలో ఇంకా మరికొన్ని జంతుప్రదర్శనశాలల ఏర్పాటుకుమిత్తము పథకాలు ప్రారంభించబడినాయి. న్యూఢిల్లీలో ఆధునికమైన ఏర్పాట్లతో సాంకేతికముగా ప్లానులేసి నిర్మించిన బహ్మాండమైన ఉద్యానవనంలో జంతుప్రదర్శనశాల ఏర్పాటు చేశారు. అరుదుగా కన్పించే కొన్నిరకాల వన్యజంతువులను విదేశాలకు పంపడం నిషేధించడం జరిగింది. దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ వేటకు వర్తించే శాసనాలు అమలులో ఉన్నాయి. దొంగతనపు వేటను అరికట్టడానికి చర్యలు తీసుకొంటున్నారు.

కాని కేవలం ఈ చర్యల మూలముగా వన్యజంతు పరిరక్షణ జరగదు. వన్యజంతుపరిరక్షణకయి అన్నిటికంటె ముఖ్యంగా ప్రజల సహకారం సంపాదించవలసి ఉన్నది.

స్వర్ణకారుల పునరావాసానికి రు. 14 లక్షల పథకం ఆమోదం

కర్నూలు, సెప్టెంబరు 30

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రిలో స్వర్ణకారుల పునరావాసము నిమిత్తం 14 లక్షల రూపాయల పథకాన్ని అంగీకరించిందని నిన్న ఇక్కడ మాట్లాడుతూ రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ డా॥ ఎల్ ఎన్. లక్ష్మీనరసయ్య తెలియజేశారు.

రాష్ట్రప్రభుత్వము కేంద్రానికి 38 లక్షల పథకం ఒకటి స్వర్ణకారుల పునరావాసం వ్యవహారంలో ఆమోదానికి పంపినట్లుకూడా డా॥ లక్ష్మీనరసయ్య చెప్పారు.

నిన్న డా॥ లక్ష్మీనరసయ్య కర్నూలులో స్వర్ణకారుల సమావేశములో ప్రసంగించారు. బంగారం కంట్రోలు నిబంధనలవల్ల నిరుపాధికులైనవారి పిల్లలకు వారిమీద ఆధారపడి ఉన్నవారికిగాను విద్యావిషయకగా రాష్ట్రప్రభుత్వము కొన్నిరాయితీలిస్తుందని ప్రకటించింది. అదికాక చిన్నతరహా పరిశ్రమలకు లైసెన్సు లివ్వడములో స్వర్ణకారులకు ప్రాధాన్యం చూపించబడగలదనికూడా శ్రీ లక్ష్మీనరసయ్య చెప్పారు.

మాజీ సైనికుల అవసరాలు తీరిన అనంతరము మిగిలిన ప్రభుత్వ భూములను నిరుపాధికులైన స్వర్ణకారులకు ఇవ్వాలిందిగాకూడా రాష్ట్రప్రభుత్వానికి తాను సూచన చేసినట్లు శ్రీ లక్ష్మీనరసయ్య చెప్పారు. స్వర్ణకారులకు ఋణాలు జూరీచేసే పద్ధతికి తాను వ్యతిరేకిననికూడా ఆయన ప్రస్తావించారు.

పశ్చిమ బెంగాల్‌లో బియ్యం ధరల పెరుగుదల

కలకత్తా, సెప్టెంబరు 29

పశ్చిమ బెంగాల్‌లో బియ్యం ధర మణుగు 42 రూపాయలకు పెరిగిందని లోకసభలో కమ్యూనిస్టు గుర్రిపు నాయకుడు ఎ. కె. గోపాలన్ నేడు తెలిపారు. నిన్న ఇక్కడికి వచ్చిన గోపాలన్ పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు నాయకులతోను ఆ తర్వాత కేంద్ర వ్యవసాయ మంత్రి డా॥ రామ్‌సుభాగ్‌సింగ్‌తోను ఆహార పరిస్థితిని గూర్చి చర్చించారు.

డా॥ రామ్‌సుభాగ్‌సింగ్ తాను కేంద్ర ఆహారమంత్రి సర్దార్ స్వర్ణ సింగుతో కలకత్తాలోని కేంద్ర గోదాములనుండి ఎక్కువ బియ్యాన్ని విడుదల చేయుమని కోరగలమని తెలిపినట్లు గోపాలన్ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

విజయవాడ నీటిసప్లయి, డ్రెయినేజి పథకాలు

జాప్యంపట్ల డా॥ కె.ఎల్. రావు అసంతృప్తి

విజయవాడ, సెప్టెంబరు 30

విజయవాడ నగరంలో నీటిసప్లయి మురుగు కాల్వల పథకాల్ని సత్వరము అమలుజరుపాల్సిన ఆవశ్యకతను కేంద్ర నీటి సాగు విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డా॥ కె. ఎల్. రావు నిన్న వక్కాణించారు.

విజయవాడ మున్సిపాల్టీవారునిన్న ఆయనకు పౌరసన్మానంసమర్పించారు.

జీవనది అయిన కృష్ణానది ఒడ్డునే ఉన్నప్పటికీ అనేక సంవత్సరాలుగా విజయవాడ నగరానికి మంచినీటి సరఫరా సౌకర్యం తగినంత లభించకపోవడం పట్ల డా॥ కె. ఎల్. రావు విచారం వ్యక్తపరిచారు. అలాగే ఐదు సంవత్సరాల క్రితం ప్రారంభించబడిన డ్రెయినేజ్ పథకానికి కూడా ధనాభావం వల్ల అటుకాలేర్పడ్డాయని కూడా పేర్కొంటూ డా॥ కె. ఎల్. రావు 1964 సంవత్సరాంతానికైనా ఈరెండు పథకాలనూ పూర్తి చేయించాల్సిందిగానూ అందుకు తీవ్రమయిన చర్యలు గైకొనాల్సిందిగానూ కొన్ని లక్షలను ఆయన కోరారు.

ఆంధ్ర యూనివర్సిటీ స్నాతకోత్సవం

వాల్తేరు, సెప్టెంబరు 30

ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం ఈసారి డిసెంబర్ 8 వతేదీ ఆదివారంనాడు జరుగుతుంది. ఇదివరకు డిసెంబరు 14వ తేదీన జరుగుతుందని వెల్వడిన ప్రకటన సవరించబడింది.

భారత ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటున్నదని చైనా దుష్ప్రచారం

"విష్ణుదత్"

భారత దేశ ఆర్థిక వ్యవస్థపై పెకింగ్ దుష్ప్రచారం ఇటీవల కొంత కాలముగా ఎక్కువైంది. తమకు ఇటీవల కలిగిన అపజయాలు ముఖ్యంగా నికోషియాలో జరిగిన అవమానకరమైన అపజయాలకు ఆగ్రహపడి ఉక్రోషం పట్టలేక ఇండియాపై దుష్ప్రచారం ఎక్కువ చేసింది పెకింగ్.

చైనా కమ్యూనిస్టు పార్టీ పత్రిక "రెడ్ ఫ్లాగు" ప్రతిసారీ ఇండియా ఆర్థిక పరిస్థితిని గురించి ఏకముగా ఒక వ్యాసమే వ్రాస్తున్నది. చైనా వారి ప్రచార పద్ధతి కూడా చిత్రమైనది. అది వారికి మామూలుగా బాగా అలవాటైనది కూడానూ.

ఈ ప్రచారంలో ఎక్కువ భాగము పచ్చిఅబద్ధాలు, సగం నిజాలు, అసలు విషయాలను జాగ్రత్తగా తమకు అనుకూలముగా మలిచి కల్పించిన కట్టుకథలను ఆధారం చేసుకొని చేస్తున్నదే. తన రక్షణ శక్తిని పెంపొందింపచేసుకోడానికి నిర్ణయించుకొన్న కారణముగా ఇండియా ఆర్థిక దుస్థితిని ఎదుర్కొంటున్నదని చైనా పెద్దఎత్తున ప్రచారము తమ దేశములో బ్రహ్మాండముగా గొప్పలు చెప్పుకొన్న మేటి ముందడుగు కార్యక్రమము వెనకుకు తన్నాక, 1958 లో ప్రారంభించిన కమ్యూన్‌లు పూర్తిగా విఫలమయ్యాక చైనా ఇలా ప్రచారము చెయ్యడము కొంత విచిత్రముగానే కన్పిస్తున్నది.

చైనావారి దుష్ప్రచారము ఎలా ఉన్నా భారత దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠముగానే ఉన్నది. అది క్రమముగా అభివృద్ధి చెందుతోంది. జాతీయ ఆదాయము తగ్గుముఖం పట్టిందనడం కేవలం అసత్యం. తగ్గుముఖం పట్టినదల్లా జాతీయ ఆదాయము పెరుగుదలరేటు జాతీయ ఆదాయము - జాతీయ ఆదాయం పెరుగుదలరేటు ఈ రెండూ వేరు వేరు విషయాలు.

అయితే జాతీయ ఆదాయము పెరుగుదల రేటు తగ్గడానికి కారణము రక్షణ కృషి ఇతోధికము కావడము మాత్రమే కాదు. అత్యవసర పరిస్థితి ఏర్పడిన వెనువెంటనే దేశములో ఈ విషయమై క్షుణ్ణముగా చర్చించడము జరిగింది. అంతిమముగా ఇది కేవలము కల్పిత సమస్యగా పరిగణించబడి తోసివెయ్యబడింది.

వాస్తవానికి చాలిన మేరకు రక్షణ సామగ్రుల ఉత్పత్తి పెరిగిందీఅంటేఆర్థిక వ్యవస్థ అందులోనూ ముఖ్యముగా భారీ పరిశ్రమలరంగము బాగా అభివృద్ధి చెందినదన్ననూలే. అందువల్ల మన రక్షణశక్తి పెంపొందించుకోవాలంటే దేశముయొక్క పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధి ఇతోధికము చెయ్యవలసిందే.

పారిశ్రామిక ఉత్పత్తిలో 7 1/2 శాతం పెరుగుదల

మన ఆశించినంత శీఘ్రముగా భారత దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందలేదు. ప్రణాళికా ప్రారంభంలో అభివృద్ధి రేటు కొంచెం మందకొడిగా కన్పించడం అసాధారణ విషయమేమీ కాదు. చాలా ప్రాజెక్టులు ఫలప్రదమయ్యే దశ వచ్చింది ఇప్పుడు. దేశములో నిర్మించిన పరిశ్రమల మూలముగా సత్ఫలితాలు కలిగే శుభసూచనలు కన్పిస్తున్నాయి.

ఈ సూచనలు గత సంవత్సరంలోనే కన్పించాయి. మన ఆర్థిక మంత్రి గత సంవత్సరం పార్లమెంటుకు సమర్పించిన బడ్జెటులో 1962-63 సంవత్సరం మొదటి ఆరు నెలలలో పారిశ్రామిక ఉత్పత్తి నూటికి 7 1/3 వంతులు పెరిగిందని పేర్కొన్నారు

ఇండియా రిజర్వు బ్యాంకు ఈ సంవత్సరం జూన్ 30 వ తేదీతో అంతమైన 12 మాసాలకు తమ వార్షిక నివేదికలో దేశంలో ముఖ్యంగా అత్యవసర పరిస్థితి ఏర్పడిన తర్వాత పారిశ్రామిక ఉత్పత్తి శీఘ్రంగా పెరగడం ప్రారంభమైందని తెలియచేసింది.

అసరాలకు మించి బొగ్గు ఉత్పత్తి

దేశములో అభివృద్ధికి సంబంధించిన మరో ముఖ్యమైన అంశము ఏమంటే రవాణా సౌకర్యాలు, విస్యచ్ఛక్తి బొగ్గు కొరత రెండవ ప్రణాళిక అంతములోనూ అటు తర్వాత తృతీయ ప్రణాళిక ప్రథమ సంవత్సరములోనూ కన్పిస్తూ వచ్చింది. ఇది ఇప్పుడు పాత విషయమయి పోయింది. ఇప్పుడు అవసరాలకు మించి బొగ్గు ఉత్పత్తి కావడమే ఇందుకు కారణం.

ఎగుమతులద్వారా ఆదాయం పెరుగుదల

దేశములో అభివృద్ధి రంగములో సాధించిన మరో ఘన విజయము ఎగుమతి వ్యాపారము క్రమముగా పెంపొందడం. ఇండియా విదేశీ వాణిజ్యం తగ్గుముఖము పట్టిందని చైనా ప్రచారం చేస్తున్నది. కానివాస్తవం ఇందుకు కేవలం విరుద్ధముగా ఉన్నది. భారత దేశ విదేశీవాణిజ్యం 1962లో అంతకు ముందు సంవత్సరంలోకంటె సుమారు రూ. 350 కోట్ల విలువ మేరకు పెరిగింది.

ఈ సంవత్సరము మొదటి ఆరు నెలలలోకూడా ఈ పెరుగుదల నిలకడగా ఉన్నది. విదేశీ వాణిజ్యం మూలముగా గత సంవత్సరము మొదటి ఆరు నెలలలో మొత్తము 312 కోట్ల విదేశీ మారక ద్రవ్యము లభించగా ఈ సంవత్సరము మొదటి 6 నెలలలో మొత్తం రూ. 361 కోట్లు విదేశీమారక ద్రవ్యం లభించింది.

ముఖ్యంగా రూపు రాజ్యాల కూటమిలో మన వాణిజ్యం బాగా అభివృద్ధి చెందింది ఉదాహరణకు రష్యాతో కుదిరిన ఒప్పందం మూలముగా ఆ దేశంలో మన వాణిజ్యము రెండింతలు అవుతుంది. అంటే ఉభయ దేశాల మధ్య వాణిజ్యం రూ. 50 కోట్ల నుంచి రాబోయే మూడు సంవత్సరాలలో రూ. 100 కోట్లకు పెరుగుతుందని ఆశించబడుతోంది.

భారత ప్రజలను మధ్యపెట్టి బాధించడానికే ఇండియా ప్రపంచములో అన్ని దేశాల నుంచీ సహాయం అర్థిస్తున్నదని చైనా మరో అపనింద వేసింది. దీనికి ఆధారాలు ఏమిటో తెలియదు.

సిద్ధాంత విషయాలు ఇతర సమస్యల విషయంలో చైనా ప్రదర్శించిన తప్పు తిరుగుతనం, మొండివైఖరి మూలముగా రష్యాతో సంబంధాలు బెడిసి పోయ్యే దాకా రష్యా నుంచి సాంకేతిక, ఆర్థిక సహాయం మొన్న మొన్నటి దాకా పొంద

విజయవాడలో కృష్ణనీటి ఫిల్టరింగ్ ప్లాంటు

29 లక్షలకు పైబడిన పథకానికి కేంద్ర మంత్రి డా॥ కె. ఎల్. రావు శంకుస్థాపన

విజయవాడ, సెప్టెం 30

విజయవాడలో హెడ్ వాటర్ వర్క్సువద్ద నీరు ఫిల్టర్ చేసే ప్లాంటుకు నిన్న కేంద్ర మంత్రి డా॥ కె. ఎల్. రావు శంకుస్థాపన జరిపారు.

కృష్ణానదిలో ప్రవహిస్తున్న సైనీటిని ఒక బావిలోకి చేర్చుతారు. తరువాత ఆ నీటిని ఫిల్టరుచేసి క్లోరిన్‌తో మిశ్రమంచేసి వివిధ రిజర్వాయర్లలోకి గొట్టాల ద్వారా పంపిస్తారు.

ఈ ఫిల్టరు ప్లాంటు స్థాపనకు 29.03 లక్షలు అవుతుంది. ఈ ప్లాంటు రోజుకు 50 లక్షల గ్యాలన్ల నీటిని ఫిల్టరు చేస్తుంది.

ఈ ఫిల్టర్ ప్లాంటు స్థాపన పథకము వచ్చే జూన్ నాటికి పూర్తవుతుంది.

తర్వాత విజయవాడ పట్టణానికి తగు నీటిసప్లయి లభిస్తుంది. మంచినీటి సప్లై పథకంవల్ల కొంతలాభ పొరులకు చేకూరినప్పటికీ మురుగు కాల్వల పథకం అతి ముఖ్యం కాబట్టి దాన్ని సత్వరం చేపట్టాల్సిందిగా డా॥ రావు విజయవాడ మున్సిపాల్టీని కోరారు.

రాష్ట్రమంతటా మంచినీటి సప్లయి పథకాలు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నట్లు ఈ శంకుస్థాపనోత్సవానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య పేర్కొన్నారు. మూడో ప్రణాళికాకాలానికి రాష్ట్రంలోని 20 నగరాల్లో మంచినీటి సప్లయి పథకాలు అమలు జరుగగలవని కూడా శ్రీ వెంకట్రామయ్య అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సామిలు డివిజను రాజమండ్రి

కలప వేలం నోటీసు

సామిలు డివిజను కలప వేలం నోటీసు నిబంధనల ననుసరించి, రాజమహేంద్రవరం (రూరల్) ధవళేశ్వరము కలప డిపోలోను మరియు కోటి లింగాల కలప డిపోలోను నిల్వయుంచబడిన సుమారు 30,000 ఘ॥అ॥ టేకు, మారుజాతి కలప లాట్ల వారీగా ది. 14-10-63 న ఉదయం 10 గంటలకు అవసరమైనచో మరుచటి దినములలోను, డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, సామిలు డివిజను రాజమండ్రివారిచేగాని వారి అనుమతి పొందిన మరియొకరిచేగాని వేలం వేయబడును.

(2 వేలంలో పాడదలచినవారు పాటకు పూర్వమే రు. 500/-లు ధరావతు కట్టవలయును. ఒక లాటుకు పెచ్చు పాటదారు అయినచో మరియొక లాటు పాడదలచిన లాటుకు రు. 500/-లు ధరావతు కట్టవలయును పెచ్చు పాటదారు ఆ వేలంలో పాట ముగిసిన వెంటనే ధరావతుగాక పాట మొత్తంలో 1/10 వంతు సొమ్ము చెల్లించవలయును. పాట మొత్తం ధరావతుకు మించనిచో మిగిలిన సొమ్ము పాట ముగిసిన వెంటనే వాపసు చేయబడును. మొత్తము పాట సొమ్ముపై సేల్స్‌టాక్స్ వెంటనే కట్టవలయును. ఇతర షరతులకు డివిజనల్ ఫారెస్టు ఆఫీసు రాజమండ్రి లేక రేంజాఫీసు, సర్కారు కలప డిపో రాజమండ్రిలోగాని తెలుసుకొనవచ్చును.

రాజమండ్రి 21-9-63

(సం) టి. వి. సుబ్బారావు
డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు
సామిలు డివిజను

మద్రాసు రాష్ట్రంలో ఫ్యాబ్రికేటింగ్ ఫ్యాక్టరీ

అల్వాయె, సెప్టెం 30

ప్రభుత్వ యాజమాన్యానగల ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ (తిరువాన్కూరు) సంస్థ వారు బ్రిటన్‌లోని డేలీ ఆఫ్ మోర్ పవర్ గ్యాస్ సంస్థతో కలిసి ఒక ఫ్యాబ్రికేటింగ్ కర్మాగారాన్ని ఏర్పాటు చేయదలుస్తున్నారు. దేశంలోని ఫెర్టిలైజర్, పెట్రోలియం శుద్ధి, పెట్రోల్ రసాయనాలు మున్నగు పరిశ్రమలకు అవసరమయ్యే ఫ్యాబ్రికేటింగ్ పనులను ఈ కర్మాగారం చేపట్టుతుంది.

అటవీ శ్రామిక సంఘాలు

ఆంధ్రప్రదేశ్‌లో 45 పనిచేస్తున్నాయట

న్యూఢిల్లీ, సెప్టెం 30

దేశంలో 774 అటవీ శ్రామిక సంఘాలు ఏర్పాటు చేయబడినట్లు సమాజాభివృద్ధిశాఖ అందజేసిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

ఈ అటవీ శ్రామిక సంఘాలన్నింటి వాటా మూలధనము 18 77 లక్షల వరకూ ఉంది. 1961-62లో ఈ సంఘాలు జరిపిన వ్యాపారం 1 1 కోట్లు ఉంది. ఈ సంఘాల సభ్యత్వం దాదాపు 80 వేలు ఉంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 45అటవీ శ్రామిక సంఘాలున్నాయి. అన్ని రాష్ట్రాలకన్న ఎక్కువగా 316 సంఘాలు మహారాష్ట్రలో ఉన్నాయి. ఆ తరువాత 123 సంఘాలు మధ్యప్రదేశ్‌లోను, 86 సంఘాలు రాజస్థాన్‌లోను ఉన్నాయి.

కేంద్ర ప్రభుత్వం ఈ సంఘాలకు ఆర్థిక సహాయం అందజేస్తుంది.

ఇద్దరు శ్వేతజాతీయుల అరెస్టు

చర్చి ప్రేలుడు సంఘటన సందర్భంగా

మౌంట్‌గోమరీ(అలబామా) సెప్టెం 30

బర్మింగ్‌హాం నగరంలో సెప్టెంబరు 15న జరిగిన చర్చి ప్రేలుడు ప్రమాదంలో నల్గురు నీగ్రో బాలికలు చనిపోయిన సంఘటన సందర్భముగా ఈవేళ పోలీసులు ఇద్దరు శ్వేతజాతీయుల్ని అరెస్టు చేసినట్లు గవర్నర్ జార్జి వాలెస్ చెప్పాడు. ఇంకా దర్యాప్తు సాగుతున్నందున అరెస్టయిన వారి పేర్లను అతడు చెప్ప నిరాకరించాడు.

నేషనల్ గ్రిండ్లేస్ బ్యాంకు శత వార్షిక మహోత్సవాలు

కలకత్తా, సెప్టెం 30

నేషనల్, మరియు గ్రిండ్లేస్ బ్యాంకు నేడిక్కడ వైభవోపేతముగా శత వార్షికోత్సవాలు జరుపుకుంటున్నది. బ్రిటిష్ మరియు ఇండియన్ వర్తకులు కొందరు కలిసి, కలకత్తా నేటి బ్యాంకింగ్ కార్పొరేషన్ అనుపేర ఈ బ్యాంకును 1863 వ సంవత్సరము సెప్టెంబరు 29 నాడు రిజిస్టరీ చేశారు. ఆ మరుసటి సంవత్సరమే దానిపేరును "నేషనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా"గా మార్చారు. అప్పటినుంచీ ఈ బ్యాంకు పేరు వివిధ దేశాల్లోని అశేష ప్రజలకు సుపరిచితం. గ్రిండ్లేస్ బ్యాంకు 1828 వ్యాపారాన్ని ప్రారంభించినది 1931 లో లండన్‌ఈస్టరన్ బ్రాంచిలు ఈ సంస్థకు అనుబంధించబడినవి.

1866 లో ప్రధాన కార్యాలయం ఆధిపత్యం అంతా లండన్‌కు బదిలీకావడం, బ్రిటన్ కంపెనీల చట్టం క్రింద స్టెర్లింగ్ సంస్థగా నమోదు కావడము జరిగింది. దీనితో ఈ బ్యాంకు ప్రపంచ వాణిజ్య ప్రముఖుల దృష్టిని ఆకర్షించింది. వ్యాపారం ఉద్ధృతం కాసాగింది. నాటినుంచి నేటివరకూ అనేకమైన అవరోధాలను ఎదుర్కొని, నేడొక బ్రహ్మాండమైన సజీవ సంస్థగా అలరారుతున్నది. ఈ బ్యాంకు సుదీర్ఘ జీవిత చరిత్రలో సంభవించిన పెక్కు చరిత్రాత్మక సంఘటనలను తెలియజేసే పుస్తకం ఒకటి "ఆసియా, ఆఫ్రికాలలోవందసంవత్సరాలబ్యాంకింగ్") ఈ సందర్భములో జియోఫ్రీ లైసన్ రాశారు. ఈ పుస్తకం తర్వాత విడుదల చేయబడుతుంది.

1890 నాటికి ఈబ్యాంకుఇండియా (ఇప్పటి పాకిస్తాన్‌తో సహా), బర్మా, సింహళం,ఎడెన్, జాంజిబార్‌లలోఅన్ని హంగులతోనూ స్థాపితమైనది. బ్యాంకింగ్‌సర్వీసులను తీర్చడానికి గ్రిండ్లేస్ శాఖలక్షణాలా, సమర్థవంతంగా కృషి చేసి, ప్రశంసాపాత్రమైనది.

ఈబ్యాంకు పనిచేయడం ప్రారంభించిన తొలి సంవత్సరంలో 800 వాటాదార్లకు పైగా ఉండినారు. 1962 వ సంవత్సరం అంతానికి దాదాపు 6,500 మంది వాటాదార్లు అయినారు: డజను మంది ఉద్యోగులతో 1863 లో ప్రారంభమైన ఈ కార్పొరేషన్ నేడు దాదాపు పదివేల మంది ఉద్యోగులకు ఉద్యోగం కల్పిస్తున్నది. పన్నెండు దేశాలలో 165 శాఖలుపనిచేస్తున్నాయి. నాలుగుప్రభుత్వాలకు అఫీషియల్ బ్యాంకరుగా పనిచేస్తున్నది. ఈవిధంగా నేషనల్ గ్రిండ్లేస్ బ్యాంకు అనన్యసామాన్యమైన కృషి చేస్తూ బ్యాంకింగ్ చరిత్రలో ప్రముఖస్థానాన్ని అలంకరిస్తున్నది. నేడు సగర్వంగా, సమధికోత్సాహంతో వైభవోపేతంగా శతవార్షికోత్సవము చేసుకోవడం అభినందనీయం.

తాడిచెట్టు దూడమేతకు ఎక్కిన వాల్కాట్

కరాచీ విలేఖరులకు ఇచ్చిన విచిత్రపు జవాబు

కరాచీ, సెప్టెంబరు 30

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ విమానాశ్రయమునుండి పైలట్ విమానములో కరాచీకి జారుకున్న అమెరికన్ విమానాల కంపెనీ యజమాని డేనియల్ పాన్. వాల్కాట్ తాను ఢిల్లీనుండి బయలుదేరేముందు తాను తన విమానాన్ని జాడరాదన్న కోర్టు నిషేధము ఏమీ అందజేయబడలేదని విలేఖరులకు తెలియజేశాడు.

గత సంవత్సరం సెప్టెంబరు నెలలో వాల్కాట్‌ను అరెస్టు చేసినప్పుడు భారీ ఎత్తున తూటాలు దొరికాయి. అయితే భారత ఆయుధాల చట్టానికి విరుద్ధముగా అన్నితూటాలు ఎదుకు తీసుకు రావలసి వచ్చిందని విలేఖరులు ప్రశ్నించగా వాల్కాట్ తనవద్ద ఉన్నతూటాలన్నీ కలిసి 200 పౌన్లకు మించవనీ వాటి విలువ 6 వేల రూపాయలను మించదనీ ఈచిన్న మొత్తము కోసము విమానములో అమెరికానుండి ఇండియాకు ప్రయాణం జరిపి ప్రమాదంలో ఎవరైనా చిక్కుకుంటారా అనీ ఎదురు ప్రశ్న వేశాడు.

తాను పిట్టల వేటకోసము విహారయాత్రగా బయలు దేరాననీ ముందు ఒక భారత సంస్థానాధిపతితో కలిసి ఇలాగే అనేకసార్లు వేటకు వెళ్ళాననీ వాల్కాట్ జవాబు చెప్పారు.

ఇటలీలో రష్యన్ దంపతుల శరణాగతి

రోం, సెప్టెంబరు 30

సోవియట్ నౌక పోబేడాలో ప్రయాణంచేస్తూ ఆ నౌక ఇక్కడ ఆగినప్పుడు పైటికి వెళ్ళి మళ్ళీ తిరిగి రాని ఇద్దరు దంపతులిరువురు ఇటలీ ప్రభుత్వమునుండి రాజకీయశరణాగతి పొందారు. ఈ దంపతులు తిరిగి రాకపోయినా షెడ్యూలు ప్రకారము ఆ సోవియట్ నౌక ట్యునీషియాకు వెళ్ళింది

విద్యకు నైతికవిలువలు ప్రధానావసరమని రాష్ట్రపతి ఉద్ఘాటన

తిరువేంద్రం సెప్టెం 30

వర్తమాన కాలములో సవాలుగా నిలుస్తున్న సమస్యల పరిష్కారానికి ఉదాహరణకు దారిద్ర్యం శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అమువరచవలసిన అవశ్యకతను నొక్కి చెప్పుతున్నప్పటికీ అడొక్కటే మానవుని సమగ్ర అభివృద్ధికి సరిపోదన్న విషయము గుర్తుంచుకోవాలని రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడిక్కడ హెచ్చరించారు.

భౌతికవాదము ప్రపంచ ప్రజలపై ఆధిపత్యం చలాయిస్తున్నదనీ జీవితము యొక్క పారమార్థిక ప్రయోజనాల పట్ల కాకుండా, భాస్యవిషయాలపట్ల ప్రజలకు మోజుకలుగుతున్నదని రాష్ట్రపతి అన్నారు.

దీనివల్ల రోగపీడితమైన సమాజం అవిర్భవించినది. ఈ రోగిష్టి సమాజము నుండి బయటపడవలెనంటే నైతికోన్నతి సంబంధించిన విషయాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ, మన విద్యావిధానాన్ని పునరుజ్జీవింపజేయాలని రాధాకృష్ణన్ ఉద్ఘాటించారు.

తిరువేంద్రానికి ఎనిమిదిమైళ్ళ ఉత్తరానగల కర్తవ్యతాంవద్ద కేరళ విశ్వవిద్యాలయం కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం రాష్ట్రపతి ఒక బ్రహ్మాండమైన సభలో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

ఈ విశ్వవిద్యాలయమే నిర్మించనున్న ఒక గాంధీభవన్‌కు కూడా రాష్ట్రపతి శంకుస్థాపన చేశారు.

నైతిక విలువలు

సక్రమమైన విద్యావిధానానికి చైతన్యసహితమైన నైతిక విలువలు ప్రధానమని రాధాకృష్ణన్ పేర్కొన్నారు. "విశ్వవిద్యాలయాలు శాస్త్రీయ పరికరాలను, శిక్షణను మనకు సమకూర్చవచ్చు. మనం అభిలషించే విజ్ఞానాన్నంతా అవి ప్రసాదించవచ్చు. అయితే ఆ విజ్ఞానం ప్రకాశించాలి" అన్నారు రాష్ట్రపతి.

కేరళ విశ్వవిద్యాలయంలో తాము నిర్మించుకోనున్న ఆ గాంధీభవన్ మానవుని సమగ్రాభివృద్ధికి ప్రధానమైన అట్టి నైతిక, చైతన్యభావనలను విద్యార్థులలో కలిగిస్తుందన్న ఆశాభావం వ్యక్తపరిచారు.

ఏదో జీవితాన్ని గడుపుకోవడమే విద్యయొక్క ఉద్దేశ్యమని భావించడం పొరపాటనీ అది జీవిత సమున్నతికోసమనీ రాధాకృష్ణన్ చెప్పారు.

మానవ వినాశనానికి అణ్వాయుధాలఉత్పత్తి

"ఒకరినొకరు సర్వవినాశనం చేసుకోడానికి అణ్వాయుధాలను ఉత్పత్తి చేస్తున్న దేశాల తీరు భీతావహమైన వాతావరణం సృష్టిస్తున్నది. మనిషి తన తోటివ్యక్తిని విశ్వసించలేనిస్థితిలో ఉన్నందువల్లనే ఈ భీతి కలుగుతున్నది. సమాజాన్ని తిరిగి సృష్టించడానికే వారికి ఈ సవాలు చేయబడుతున్నది. రాజకీయ సిద్ధాంతాల గురించి వారు కీచులాడుకోరాదు. పరస్పరం అర్థము చేసుకోడానికి ప్రయత్నించాలి" అన్నారు రాష్ట్రపతి.

నేడు మనకు కావలసినది పరస్పరం విమర్శించుకొనే విద్రోహకరంగా ఉండే దేశీయ సమాజాలు కావు. జాత్యైక్యత సమానుడేనన్న ఉదాత్త భావనలు కలిగే సమాజం కావాలని అన్నారు రాష్ట్రపతి.

ఆర్థిక అసమానతలు తొలగించాలి

దేశంలో నెలకొన్న ఆర్థికఅసమానతలను తొలగించాలని రాధాకృష్ణన్ నిన్న త్రివేంద్రంలో జరిగిన పౌరసన్మానంలో చెప్పారు.

దేశంలోని సంపదను ప్రతిఒక్కరూ సమానముగా అనుభవించేటట్టుచూడాలని అన్నారు: ఒకవంక దరిద్రదేవత తాండవిస్తూంటే మరోవంక అశేష ధనం మూలుగుతూ ఉంటే ప్రజాస్వామ్యంలో విశ్వసించే ప్రతివారికీ సవాలు లాంటిది అన్నారాయన.

కర్షకులు, ఫ్యాక్టరీకూలీలు అందరూ జాతీయ సంపద ఉత్పత్తికి కృషి చేశారనీ అందువల్ల వారికృషి ఫలితాన్ని అనుభవిచే హక్కువారికి ఉందనీ రాధాకృష్ణన్ చెప్పారు.

విశాఖపట్నం మున్సిపల్ ఎన్నికలు

విశాఖపట్నం, సెప్టెం 30

విశాఖపట్నం మున్సిపాల్టీకిగల 32 స్థానాలకు ఈ ఉదయము ఎన్నికలు ప్రారంభమైనాయి. ఇప్పటికే నల్గురు అభ్యర్థులు గెలుపొందినట్లు మధ్యాహ్నం 12-30 వరకూ అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది. ఉదయము పోలింగ్ మందకొడిగా సాగింది.

ఉత్తమ పత్రికా రచనా సంప్రదాయాలు

నేషనల్ హెరాల్డు రజతోత్సవాల్లో ప్రధాని శ్రీ నెహూ ప్రసంగం

లక్నో, సెప్టెం 30

దేశ వైభవోన్నతికి సమేమానికి గాను ప్రతికారచనలో ఉన్నతస్థాయిని నిర్వహించడం అవసరమని ప్రధాని శ్రీ నెహూ నిన్న తెలియజేశారు.

భారత ప్రభుత్వ విభాగం పత్రికల ద్వారా ప్రజలకూ విదేశాల వారికీ కూడా సుపరిచితమైనట్లు ప్రధాని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అత్యధిక ఫలితాలను ఇవ్వగలిగేటట్లు ప్రజలకు అవగాహనపరుస్తూ అనుకూల వాతావరణాన్ని పత్రికలుకల్పిస్తున్నాయని కూడా ఆయనఅన్నారు.

లక్నోలోనిఆంగ్లదినపత్రిక నేషనల్ హెరాల్డు పత్రిక రజతోత్సవాల సందర్భంగా ప్రధాని శ్రీ నెహూ నిన్న ప్రసంగించారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలోనేషనల్ హెరాల్డు పత్రిక ఇచ్చిన స్ఫూర్తిని ఆయన ప్రశంసించారు. స్వర్గీయ కోటా రాజా రామారావు, శ్రీఎం.చలపతిరావుల సంపాదకత్వాన పత్రిక ఉత్తమ పత్రికారచనా సంప్రదాయాలను నెలకొల్పిందని శ్రీ నెహూ అన్నారు.

మంత్రివర్గంలో చేరడానికి శ్రీ తాఖత్‌మల్ జైన్ నిరాకరణ

భోపాల్, సెప్టెం 30

మధ్యప్రదేశ్ మంత్రివర్గంనుండి వైదొలుగుతున్న ప్లానింగ్ మంత్రి శ్రీ తాఖత్‌మల్ జైన్ నూతన నాయకుడు శ్రీ ద్వారకాప్రసాద్ మిశ్రా ఏర్పాటు చేసే మంత్రివర్గంలో చేరడానికి నిరాకరించారు.

శ్రీ మిశ్రా నిన్ననే ఢిల్లీనుండి తిరిగి వచ్చారు. కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఆమోదించిన మంత్రివర్గసభ్యుల జాబితాను ఆయననిన్ననే గవర్నరుకు అందజేశారు. అందులో శ్రీ తాఖత్‌మల్ జైన్ పేరున్నది

శ్రీ జైన్, శ్రీ మిశ్రాల మధ్య నాయకత్వానికి పోటీ జరుగడం శ్రీ జైన్ ఓడిపోవడం పాఠకులెరిగినదే.

షాద్‌నగర్‌లో తహశీల్ కార్యాలయంలో విచిత్ర సంఘటన

(గోలకొండపత్రిక విలేఖరి)

మహబూబ్‌నగరు, సెప్టెం 30

మహబూబ్‌నగర జిల్లాలో కొన్ని తహశీల్ కార్యాలయాలనిర్వహణలో అక్రమాలు అవకతవకలు చాలాచోటల జరుగుచున్నందున ఆయా తాలూకాలలోని గ్రామాలవిలేజు పట్వారీలకు ప్రజలకు ఇబ్బందికలుగుచున్నట్లువిచిత్రమైనవడంతి బయలుదేరినది.

షాద్‌నగర్ తహశీల్ వ్యవహారాలను గూర్చి ఆ తాలూకా ప్రజలు విచిత్రములైన సంఘటనలు చెప్పుతున్నారు. ఈ తాలూకా తహశీల్ దారు నామమాత్రా పశిష్టుడైనందున ఒక చప్రాసీ ఒక గిర్దావరు ఇద్దరు గుమాస్తాలు కలసి తహసీల్ కార్యాలయ వ్యవహారాలన్నీ నిర్వహిస్తారట. ఈ నలుగురి ప్రాబల్యము హెచ్చుటవల్ల కార్యాలయములోని గ్రామీణ ప్రజా సమస్యలు చీకాకై లంచగొండితనము వామనావతారమువలె పెరిగిపోవుచున్నదట తెరవెనుక తహసీల్ దారు ఒక్కొక్కసారి ఇదులోభాగస్వాములౌతారట ఉద్యోగులు ప్రజలు వీరి రాకకై తపస్సుచేయవలసినదే కార్యాలయములోనికవిలెకట్టలన్నీ అపమార్గములునున్నాయట. కొన్ని కాగితముల జాడతెలియడములేదనిచెప్పుచున్నారు. ఈ విచిత్రమైన పరిపాలనా విధానంలో ఈ తాలూకా ప్రజలు పడుచున్న బాధలను ప్రజానాయకులు గహిస్తేబాగుండేది. లోపభూయిష్టమైన పరిపాలనా విధానాన్ని కొనసాగించుచున్న తహసీల్ కార్యాలయాలు ఈజిల్లాలో మరికొన్ని కలవట.

వీటన్నిటిని సక్రమ పద్ధతిలో పర్యవేక్షించని మహామహులులేకపోవడము విచారకరము. రాజ్యాంగ పరిపాలనా సౌధమునకు పునాదిరాళ్ళవలెనున్న తహసీల్ కార్యాలయాలపట్ల జిల్లా కలెక్టరులాంటిపెద్దలుఅశ్రద్ధచూపుతూ మూగవ్రతం పట్టినారంటే ఇందుపదో రహస్యము ఇమిడిఉన్నదని ఇచ్చట కొందరు భావించుచున్నారు. జిల్లా మొత్తములో ఈలాంటి వాతావరణం వల్ల ఒక విధమైన అలజడి ఆందోళన ప్రజలలో బయలుదేరినది.

మూడవ కామన్‌వెల్త్ విద్యాసమావేశం

వచ్చేఏడు ఆగస్టులో

లండన్, సెప్టెంబర్ 30

కెనడా, ఒట్టావాలో వచ్చే సంవత్సరం ఆగస్టులో జరిగే మూడవ కామన్‌వెల్తు విద్యాసమావేశంలో చర్చకు వచ్చే కొత్త అంశములలో సహయోజన నిరక్షరాస్యత, విద్యాసంస్థలఅభివృద్ధి చేర్చే అవకాశం ఉన్నది.

ఆగస్టు 21 నుంచి సెప్టెంబరు 4 వరకూ ఈ సమావేశం జరుగుతుందని కామన్‌వెల్తు విద్యా వ్యవహారాల సంఘం లండన్‌లో సెప్టెంబరు 4 న ప్రకటించినది.

స్కూలర్‌షిప్‌లూ, ఉపాధ్యాయుల శిక్షణ, ఉపాధ్యాయుల సప్లయ్, పాఠశాల పుస్తకములసప్లయ్, ప్రత్యేక సమావేశముల వంటి వాటివిషయంలో 1962 జనవరిలో ఢిల్లీలో రెండవ కామన్‌వెల్తు విద్యాసమావేశం జరిగిన నాటినుంచి జరిగిన కృషిని సమీక్ష చేస్తారు.

మాంట్రియల్‌లోజరిగిన కామన్‌వెల్తు వాణిజ్య, ఆర్థిక సమావేశం ఫలితంగా 1958 లో ఆక్స్‌ఫర్డులో మొదటి కామన్‌వెల్తు విద్యా సమావేశం జరిగినది.

కామన్‌వెల్తు స్కాలర్‌షిప్, ఫెలోషిప్ పథకం, ఉపాధ్యాయుల శిక్షణ, కామన్‌వెల్తులోని ఇతరదేశాలలో పనిచేసేందుకు ఉపాధ్యాయుల సప్లయ్, సాంకేతిక విద్య విషయములో సహకార కృషి అవసరమని సిఫార్సు చేసినది ఆక్స్‌ఫర్డు సమావేశము.

విద్య విషయంలో సహాయపడే పథకములను కలిసి పరిశీలన చేసేందుకు కామన్‌వెల్తు విద్యావ్యవహారాలసంఘమును నియమించినది ఆక్స్‌ఫర్డు సమావేశము.

కామన్‌వెల్తులోని ఒక్కొక్క దేశం తరఫున ఒక్కొక్క ప్రతినిధి, అధీన ప్రాంతాలలో ఒక్కొక్కదాని తరఫున ఒక్కొక్క ప్రతినిధి ఈ సంఘంలో ఉంటారు.

వచ్చే సంవత్సరం జరిగేకామన్‌వెల్తు విద్యాసమావేశంలో పరిశీలించవలసిన అంశములను కామన్‌వెల్తు విద్యావ్యవహారాల సంఘమూ, ఆయా ప్రభుత్వముల ఆలోచనలో ఉన్నవి.

హక్కుల రక్షణకు భూకామందులు ఆందోళన చేయాలి

విజయవాడ, సెప్టెం 30

భూకామందులు సంఘటితమై తమ హక్కుల రక్షణకు, తమ సంపదను అభివృద్ధిపరచుకోడానికి, స్వప్రయోజనాల దృష్ట్యానూ, దేశప్రయోజనాల దృష్ట్యానూ ఇతోధిక ఉత్పత్తికోసము ఆందోళనలేవదీయాలనిరాష్ట్రస్వతంత్ర పార్టీ అధ్యక్షుడు, భారతకిసాన్ సమ్మేళనం ఉపాధ్యక్షుడు శ్రీ రాంచంద్రారెడ్డి నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

నిన్న ఇక్కడొక సమావేశములో శ్రీ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వము అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా విమర్శించారు

ఆర్పియస్ జెట్ విమానం ఇంజన్ తయ్యారీ

బెంగుళూరు హిందూస్థాన్ విమాన నిర్మాణ కర్మాగారంలో

బెంగుళూరు, సెప్టెం 30

బెంగుళూరులోని ప్రభుత్వ సంస్థ హిందుస్థాన్ విమాన నిర్మాణ కర్మాగారంలో పూర్తిగా తయారు చేయబడిన 100వ ఆర్పియస్ 101 టర్బోజెట్ ఇంజన్ లాంఛనప్రాయంగా భారత వైమానికశాఖ హెడ్‌క్వార్టర్సులోని అభివృద్ధి ఉత్పత్తి విభాగాల డైరెక్టొరేట్‌కు ఈ ఉదయము అందజేశారు.

విమాన నిర్మాణ కర్మాగారం సరోడివిజన్ మేనేజింగ్ డైరెక్టర్ వైస్ మార్షల్ రంజన్‌దత్ ఆర్పియస్‌టర్బోజెట్ ఇంజన్ నిర్మాణ విశేషాలను తెలియజేశారు.

ఈ ఇంజన్ నిర్మాణానికి సహాయపడిన బ్రిటిష్ సంస్థ బ్రిస్టల్సిడ్లీ గ్రూపునకు భారతదేశంలోగల ప్రతినిధులను, మెసర్స్ గ్రీవ్స్‌కాటన్ సంస్థ ప్రతినిధులను శ్రీ దత్ అభినందించారు.

తమిళ నాడులో ఎ. ఐ. సి. సి. ప్రతినిధుల ఎన్నిక

మద్రాసు, సెప్టెం 30

తమిళనాడు నుండి నిన్న జరిగిన ఎ. ఐ. సి. సి. ప్రతినిధుల యెన్నికలో ముగ్గురు కేంద్ర మంత్రులు, 5 గురు రాష్ట్ర మంత్రులు ఎన్నుకోబడ్డారు:

కేంద్రమంత్రులు టి.టి. కృష్ణమాచారి, సి. సుబ్రహ్మణ్యం, ఓ. వి. అళగేసన్‌లు. రాష్ట్రమంత్రులు కె. కామరాజ్, వి. కళ్యాణ్, ఎస్. ఎస్. ఎస్. మణ్యాదియార్, జి. భూవరాహన్, ఎస్. ఎం. ఏ. మజీద్.

తణుకులో కాలేజీ

తణుకు, సెప్టెం 30

తణుకులో ఒక కళాశాల ఏర్పాటుకు ప్రతిపాదనకు రి ఇంచుకు రోటరీ క్లబ్ అధిక భాగం ధనం విరాళముగా ఇవ్వగలదట.

నేటి రాత్రి

సదాశివ చిత్రాస్:

బేగానా

రాయల్ - హైదరాబాద్

ఆఖరి రోజు

అలంకార్ - సికిందరాబాద్

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి

రాజశ్రీ పిక్చర్స్:

సతీ అనసూయ

★ క్రొత్త ప్రింటు ★

తా: ఎన్. టి. రామారావు, అంజలీదేవి, జమున, రేలంగి, గుమ్మడి.

సుభాష్

ముషీరాబాద్

ఆటలు: 6-15 మరియు 9-30.

6వ సంయుక్త వారం!

మొదటి నుంచి చివరివరకు కడుపుబ్బ నవ్వించు కమ్మని హాస్యరస చిత్రం.

సుభాష్‌దేశాయ్ సమర్పించు:

బ్లఫ్ మాస్టర్

తా: షమ్మీకపూర్, వైజయంతి, లలితాపవార్, మోహన్‌చోటి, టున్ టున్, ప్రాణ్.

దర్శకత్వం: మన్‌మోహన్ దేశాయ్

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

అశోక్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30

మినర్వా-సికింద్రాబాద్

ఆటలు: 6-30, 9-30.

మరియు రీగల్ - బొరంగాబాద్

—రమేశ్ ఫిలిమ్స్ విడుదల

నేటి రాత్రి నేటి రాత్రి

రంజిత్ ఫిలిమ్స్:

అకేలి మత్ జైయో

తా॥ మీనాకుమారి, రాజేంద్రకుమార్, మినోముంతాజ్, చార్లీ, ఆగ.

దిల్‌షాద్ (హైదరాబాద్) మనోహర్ (సికింద్రాబాద్)

నేడు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.

మరియు విజయ-లాతూర్. అప్సరా-బొరంగాబాద్

—శ్రీ పిక్చర్స్ విడుదల

అతి తేలిక మీకు కావలసిందల్లా మాత్రమే

రు. 5/-లు

నేషనల్ అండ్ గ్రిండ్లేస్‌లో సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ ప్రారంభించడానికి

1863 1963

ఇండియాలో బ్యాంకింగ్ వ్యాపారంలో నిండిన 100 సంవత్సరాలు

నేడే మీరు సమీపంలోవున్న బ్రాంచికి వెళ్లండి:

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిమిటెడ్

(యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడింది. మెంబర్ల బాధ్యత పరిమితం)

బ్యాంక్ ఛార్జీలు లేవు - పైగా సాలీనా నూటికి రు. 3/-లు వడ్డీకూడా మీకు లభిస్తుంది.

NGB/61 TEL

హైదరాబాద్‌లో బ్రాంచి: అబీడ్ రోడ్

వాణిజ్య వార్తావారాలు

మెసర్ కల్యసూర్యనారాయ
ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు
నెం. 41412 (42262)
హైదరాబాద్, సెప్టెం 30
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలాకులుబియ్యం	56-00 60-00
గుజ్జులు	60-00 68-00
49 నెంబర్లు	55-00 58-00
దొడ్డబియ్యం	52-50 54-00
బసంగి	54-00 55-50
వానకరాములు	60-00 68-50
బంగారు తీగెలు	70.00 72-00
గొట్టెబియ్యం	49-00 51-00
24 నెంబర్లు	69-00 71 00
ఎస్.కె.కె. బియ్యం	67-00 69 00
కొత్తసాంబర్లు	65-00 78-00
పాతసాంబర్లు	68-00 79-00
కుసుమబియ్యం	60-00 68-00
పచ్చజొన్నలు	80-00 84-00
చట్టిజొన్నలు	81-00 87-00
తెల్లజొన్నలు	89-00 44-00
పసుపు	140-00 150-00
కందులుపెద్దవి	65-00 72-00
కందులుచిన్నవి	54-00 65-00

దీపక్: హైదరాబాద్
అంజలి: సికింద్రాబాద్

ఏరా! మళ్లా సినిమా కెళ్తానంటావేం? నువ్వు యీ జన్మలో సినిమా కెళ్ళటానికి పిల్లేదన్నానా?

నేనీ జన్మకు సినిమా కే వెళ్ళన్నాన్నా.పునర్జన్మకేవెళ్తా.

ప్రసిద్ధ అర్థ్యు పిక్చర్సు
పునర్జన్మ
నిర్మాత: ఎ.సుబ్బారావు దర్శకుడు: ప్రత్యగాత్మ
ప్రతిరోజు 3 ఆటలు:
2-30, 6-00, 9-30.

మినుములు	55-00 58-00
సెనగలు	48-00 51-00
పెసలు	37-00 44-50
ఉలవలు	29-00 30-00
బెల్లం	110-00 116-00
మిరపకాయలు	180-00 255-00
చింతపండు	40-00 60-00
ఉల్లిగడ్డ	20-00 29-00
యెల్లిగడ్డ	80-00 90-00
తెల్లనువ్వులు	80-00 100-00
ఆముదాలు	56-00 60-00
ధనియాలు	60-00 65-00
కుసుమలు	44-00 49-00
ఇలాయిపప్పు పెద్దది	109-00 118-00
ఇలాయిపప్పు సం॥18	60-00 85-00
బిన్నిగోధుమలు	51-00 65-00
శర్బతిగో	50-00 56-00
కందిపప్పు పెద్దది	91-00 94-00
కందిపప్పు చిన్నది	85-00 90-00
సెనగపప్పు	56-00 61-00
మినుపపప్పు	85-00 90-00
పెసరపప్పు	55-00 60-00
పల్కు నూనె 10కిలో	19-00 19-06
కల్నిపిండి	25-25 25-31
పత్తిగింజలు	

షాబజార్ పాఠశాల విద్యార్థి సంఘం పారంభోత్సవం

(గోలకొండపత్రిక విలేఖరి)

మహబూబ్‌నగర్ సెప్టెం 30

స్థానిక షాబజార్ మాధ్యమిక పాఠశాల విద్యార్థిసంఘ ప్రారంభోత్సవము పట్టణ పురపాలక సంఘాధ్యక్షులగు ఎస్. రంగయ్య అధ్యక్షతలో జరిగినది. పార్థనానంతరము పాఠశాల బాలభట సంఘవిన్యాసాలు ఇతర విద్యార్థుల విన్యాసాలు 16 విభాగములుగా ప్రదర్శించబడినవి. అబ్దుల్ సత్తార్, టి. రాములు రామచంద్రయ్యఅను ఉపాధ్యాయులు విన్యాస నిర్వాహకులుగా నున్నారు.

విద్యార్థుల విన్యాస ప్రదర్శనానంతరము జిల్లా విద్యాశాఖాధికారి. కె. కృష్ణమాచార్యులు విద్యార్థి సంఘ ప్రారంభోత్సవము గావిస్తూ విద్యార్థులు విన్యాసాలలో ప్రదర్శించిన క్రమశిక్షణ తమ దైనందిన జీవితంలో అలవరచుకొని ఉపాధ్యాయుల పట్ల గౌరవ మర్యాదలు ప్రదర్శించి విజ్ఞానార్జన కొరకై విద్యాభ్యాసము గావించవలెనని ఉద్బోధించారు.

వీరు ఇంకా ఇలాఅన్నారు. విద్యార్థుల తలిదండ్రులుకూడా తమ బిడ్డల పట్లగల తమబాధ్యతలగ్రహించుట మంచిదనియు ఉపాధ్యాయులుకూడా దేశభవిష్యత్తులో ఉత్తమ పౌరుల సిద్ధపరుచుబాధ్యత తమపైగలదని గ్రహించాలని అన్నారు.

తర్వాత విద్యార్థిసంఘం అధ్యక్షుడు యస్. తిమ్మయ్య ఉపాధ్యాయులు విద్యార్థిసంఘసభ్యులపరిచయము చేశారు. అధ్యక్షుడు పీఠమునుండి సత్తూరిరంగయ్య మాట్లాడుతూ మానవులకు గల ప్రాథమికహక్కులవలె విద్యార్థులకుగూడా కొన్నిహక్కులు ఉన్నాయి. వాటిని సాధించుటలో విద్యార్థులు దేశభవిష్యత్తును తమభవిష్యత్తును దృష్టియందుంచుకొని మెలుగుట మంచిదనియు. అధ్యాపకులు విద్యార్థులనబడే చిన్నమొక్కలకు విజ్ఞానమనబడే నీరుపోసి క్రమశిక్షణతో పెంచి దేశానికి ఉజ్వలభవిష్యత్తు నిర్మించాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దక్షిణామూర్తి ప్రసంగిస్తూ 700వందలవిద్యార్థులు 22మంది ఉపాధ్యాయులు గల ఈ మాధ్యమిక పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చుటకై కృషిజరుగుచున్నదనియు పురప్రముఖులవల్ల జరుగు సహకారం వారిశక్తి మాకృషికి తోడ్పడి మేలు కలుగుచున్నది భవిష్యత్తులో ఈలాంటి సహకారము ఎంతైనా అవసరము అని వివరిస్తూ శ్రీయుతులు రామారావు తొమ్మిదవతరగతికి అవసరమైన ఫర్నీచరు ఇచ్చుటకై వాగ్దానము గావించారని తెలిపారు.

కృతజ్ఞతానంతరము అల్పాహార విందుతో సభాకార్యక్రమము ముగించబడినది విద్యార్థి సంఘకార్యవర్గానికి వైశ్యనాయక్ (అధ్యక్షుడు) యస్. జంగయ్య (కార్యదర్శి), రంగయ్య స్కౌట్ (కార్యదర్శి), మమ్మద్ సేన్ సాంస్కృతికకార్యదర్శి)ఎన్నికైనారు.

నాన్గోతరగతి ఉద్యోగులను అధికారులు వినియోగించే తీరు

ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రము సమర్పించడానికి ప్రయత్నాలు

హైదరాబాదు, సెప్టెం 30

అధికారులకు సొంతంగా ఉన్న కారులను లాగించడం, అంట్లు తోమించడం, ఇలాంటివే ఇతరమైన ఇటి పనులు చేయించడం నాన్గోతరగతి ఉద్యోగులకు అధికారులు చెప్పే పనులట.

ఈ రకం పద్ధతి నాగార్జునసాగరు మున్నగుచోట్ల ఇతర ప్రాజెక్టు ప్రాంతాల్లోను అమలుపరచబడుతున్నదట. ఈ ఆరోపణలను ధ్రువపరిచే అనేక ఫోటోలు కూడా ఉన్నట్లు నాన్గోతరగతి ఉద్యోగుల సంఘ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

నాన్గోతరగతి ఉద్యోగులు అనుభవిస్తున్న పరిస్థితులు వారిని అధికారులు ఎందుకెందుకు వాడుకొంటున్నదీ తాలూకాలవారీగా వివరాలు సేకరించి ప్రభుత్వానికి మెమోరాండం సమర్పించే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇందుకై శ్రీ జానకీప్రసాద్ చైర్మన్ అధ్యక్షతన 5 గురు సభ్యులు గల ఒక కమిటీ ఏర్పాటైంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన గుర్తింపబడిన యూనియనులు 43 వరకూ ఉన్నాయని చాలవరకూ యీ యూనియన్లన్నీ కాగితాలమీద ఉన్నవేగాని నిజంగా కనిపించవనీ రాష్ట్ర ఎన్. జి. ఓల సంఘం ప్రతినిధి తెలియజేశారు.

పొదుపుగా ఖర్చుచేయాలన్న నినాదాన్ని వాడుకొని కొందరు డిప్యూటీ తాసిల్దార్లు, ఎల్. డి. సిలు రిజిస్టరు చేయబడుటో లేదా తక్కువ గేడు పదవులకు తగ్గించబడుటో జరిగినట్లు కూడా ఎన్. జి. ఓల సంఘ ప్రతినిధి తెలియజేశారు.

రేపాలలో నూతన ఉన్నత పాఠశాల

జిల్లా పరిషత్తు అధ్యక్షుడిచే ప్రారంభోత్సవం

సూర్యాపేట, సెప్టెం 30

కోదాడు పంచాయతి సమితి అధీనంలోని రేపాల గ్రామంలో నల్గొండ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రెడ్డి ఒక నూతన ఉన్నత పాఠశాలకు ప్రారంభోత్సవం జరిపారు. సమావేశానికి శ్రీకోటాటి నారాయణరావు అధ్యక్షత వహించారు. శ్రీ ఎ. వాసుదేవరావు (ఎం. ఎల్. ఏ) ప్రసంగించారు.

నల్గొండ జిల్లా మోతుకూరు పంచాయతి సమితి కిది సాదర్శపూరులో 80 మందిసభ్యులతో ఒక యువజన క్లబ్ ఏర్పాటైంది. శ్రీ పి. భిక్షమయ్య అధ్యక్షుడుగాను శ్రీ పి. సత్తిరెడ్డి కార్యదర్శిగాను ఎన్నికైనారు. ఒక యోజన విద్యా కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి, గంధాలయాన్ని, కమ్యూనిటీ రేడియో కేంద్రం ఏర్పాటుకు ఈ యువజన క్లబ్ కృషిచేయ తలపెట్టింది.

కామారెడ్డి ఉన్ని పారిశ్రామిక సంఘం సమావేశం

కామారెడ్డి, సెప్టెం 30

కామారెడ్డి ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం సర్వసభ్య మహాసభ సంఘ కార్యాలయ ఆవరణలో జరిగెను. ఈ సొసైటీ స్థాపితమై రెండు సంవత్సరములగుచున్నది మొత్తం వాటాధనము 6000 ప్రభుత్వము ఇచ్చిన అప్పుపదిహేడు వేలు మొదటినుండి ఇంతవరకు సంఘముకు వేయి రూపాయల నష్టము సంవత్సర ఆదాయ వ్యయ పట్టికలో లెక్కలు సరిగా చూపనందున ఇట్టి లెక్కలను పరిశీలించుటకై మహాసభ ప్రభుత్వమును కోరనైనది.

సభ్యుల అంచనాప్రకారము 8000 రూపాయలు గల్గంతు అయినట్లు సభ్యులందరు ఆందోళన చెందుచు తెల్పినారు. మరియు అధ్యక్ష ఉపాధ్యక్షులను కార్యవర్గ సభ్యులను కొత్తగా ఏకీగ్రీవముగా ఎన్నుకొనిరి.

గసగసాల పంట

1963-64 లో లైసెన్సింగు విధానం

న్యూఢిల్లీ, సెప్టెం 30

వచ్చేనెల 1వ తేదీ నుంచి ప్రారంభమయ్యే 1963-64 పంటకాలములో నల్లమందు తయారీ నిమిత్తంగసగసాల పంట వేయడానికి మొత్తం 20 వేల హెక్టార్ల విస్తీర్ణంగల భూమిని కేటాయిస్తారు.

దిగుబడినిబట్టి ప్రభుత్వానికి రైతులకు గసగసాల పంటవేయడానికి లైసెన్సు లిస్తోంది.

అయితే గతమూడు పంట కాలాలలోనూ గసగసాల పంట దెబ్బతినడం కారణంగా దిగుబడి తగ్గిన సందర్భాలలో, అయిదేళ్ళ నుంచీ సాగుచేస్తున్న రైతులు అయిదేళ్ల కాలానికీ సగటు దిగుబడిని పై పట్టికలో 1 లో పేర్కొన్న విధంగానూ, నాలుగేళ్ళ నుంచీ సాగుచేస్తున్న రైతులు సగటు దిగుబడిని పై పట్టికలో 2 లోపేర్కొన్న విధంగానూ సాధించినట్లయితే వారికి కూడా లైసెన్సు లిస్తారు.

పంట దెబ్బతినడం కారణముగా దిగుబడి తగ్గినసందర్భాలలో మూడేళ్ళను చీ సాగుచేస్తున్న రైతులు హెక్టారుకు సగటు దిగుబడి 18 న్నర కిలోగ్రాములూ, ఏదో ఒక పంట కాలంలో కనీస దిగుబడి 21 కిలోగ్రాములూ సాధించినట్లయితే, వారికి లైసెన్సు లిస్తారు.

ఈ సగటు దిగుబడిని నిర్ణయించేటప్పుడు, పంట దెబ్బతిన్న కాలంలో దిగుబడిని కూడా లెక్కలోకి తీసుకుంటారు.

అయితేనల్లమందుచట్టం[1857]లో 9వ సెక్షను నిబంధనల మేరకు రైతులకిచ్చిన లైసెన్సులను రద్దుచేయటానికి మత్తుమందుల వ్యవహారాల శాఖకు అధికారము ఉంది.

వ్యాధి గ్రస్తులకు వాతావరణ సూచనలు

హామ్‌బర్గు, సెప్టెం 30

వాతావరణ లోతుడుగుడుం జరిగే మార్పుల ప్రభావం కొందరిపీడ అంతా ఇంతాకాదు, ముఖ్యంగా కీళ్ల నొప్పులు, గుండె జబ్బులు, రక్తానికి, మూత్ర పిండాలకు సంబంధించిన వ్యాధులతో బాధ పడేవారికి వాతావరణం, మంచుతో కూడిన వాతావరణం ఒక "పీడే" అవుతుంది.

అటువంటివారు ముందుగానే వాతావరణంలో జరగబోయే మార్పుల్ని తెలుసుకొని తగు జాగ్రత్తలు పడటానికిగాను పశ్చిమ జర్మనీలోని ప్రముఖ వార్తాపత్రిక నిశ్యమూ వాతావరణాన్ని తెలియపరిచే ప్రత్యేక శీర్షికను ప్రారంభించింది.

కొత్త మీడియంవేవు ట్రాన్సుమిటర్లు

పాట్నా, లక్నోలలో

అక్టోబరు 2 వ తేదీన ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెం 30

పాట్నా, లక్నోలలో ఒక్కొక్క కొత్త మీడియంవేవు ట్రాన్సుమీటరు 1963 అక్టోబరు 2 వ తేదీన నెలకొల్పుతారు. పాట్నాలో నెలకొల్పే కొత్త ట్రాన్సుమీటరు ప్రసారముచేసే కార్యక్రమాలను 200 మీటర్ల పైనా, లక్నో ట్రాన్సుమీటరు ప్రసారంచేసే కార్యక్రమాలను 227.3 మీటర్ల పైనా వినవచ్చు. ఈ రెండు కేంద్రాలూ వివిధ భారతి కార్యక్రమాలను రిలే చేస్తాయి. ఈ రెండిటితో నగర ప్రజలు వివిధభారతి కార్యక్రమాలను వినడానికి నెలకొల్పిన మీడియం వేవు ట్రాన్సు మిటర్ల సంఖ్య పదిహేడు కాగలదు,

రాయపూరులో కూడ అదేరోజున ఒక కొత్త ట్రాన్సు మిటర్‌ను నెలకొల్పుతారు. ఇందోరు భోపాల్ రేడియో కేంద్రానికి అది సహాయక కేంద్రంగా పనిచేస్తుంది. సహాయక కేంద్రాలలో యిది ఏడవది. ఇది ప్రసారంచేసే కార్యక్రమాలను 306 1 మీటర్ల పై వినవచ్చును.

జాతీయరక్షణనిధి

న్యూఢిల్లీ, సెప్టెం 30

జాతీయ రక్షణనిధి కేంద్ర అకౌంటుకు ఇప్పటివరకు రు. 53 97 కోట్ల విరాళాలు ప్రాప్తించినవి. ఇందులో రు.28లక్షలు బ్రిటన్ నుండి రు 63లక్షలు ఇతర దేశాలనుండి వచ్చినవి.

ఇకబంగారు బంగారునగల రూపంలో 2266831 గ్రాములు అనగా 194411 తులాలు లభించినది.

జాంజిబార్‌కు డిసెంబరు 10నస్వాతంత్ర్యం

లండన్ సమావేశం నిర్ణయాలు

లండన్, సెప్టెం 30

డిసెంబరు 10న స్వాతంత్ర్యం లభించుతుంది జాంజిబార్‌కు- కామన్ వెల్త్‌లో సభ్యత్వంగల దేశంగా ఉంటుంది. లండన్‌లో జరిగిన జాంజిబార్ స్వాతంత్ర్యం సమావేశంలో జరిగినది ఈ నిర్ణయం. ఆఖరి సమావేశం తరువాత సెప్టెంబరు 24 న ఉమ్మడి ప్రకటన వెలువడినది.

దేశ పరిపాలనాధికారములు 1963 జూన్ 26న జాంజిబార్‌కు లభించినవి ఇప్పటి స్వాతంత్ర్యం సమావేశానికి బ్రిటిష్ కామన్ వెల్త్ వ్యవహారాలూ, వలసలశాఖ మంత్రి శ్రీ డంకన్ శాండ్స్ అధ్యక్షత వహించారు. సమావేశం సెప్టెంబరు 20 నుంచి 24 వరకూ జరిగినది. ఈ సమావేశానికి పూర్వం జాంజిబార్‌లో రెఫరెండ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్వాతంత్ర్యమునకు అనుగుణంగా ఇప్పటిరాజ్యాంగమునకు జరిగిన సవరణలను గురించి ప్రభుత్వమునకూ, ప్రతిపక్షమునకూ ఒప్పందం కుదిరినది. మరికొన్ని సవరణలను గురించి లండన్ సమావేశంలో ఒప్పందం కుదిరినది.

జాంజిబార్‌కు బ్రిటన్ రక్షణ కలిగించే 1890 జూన్ 18 ఒప్పందమును రద్దుచేసే ఏర్పాట్లు జరుగుతవి,

స్వాతంత్ర్యం లభించిన తరువాత తమ దేశం కామన్ వెల్త్‌లో సభ్యత్వంగల దేశంగా ఉండవలెననే కోరికను సమావేశంలో పాల్గొనిన జాంజిబార్ ప్రతినిధులందరూ వ్యక్తంచేసినారు.

కొత్త మీడియంవేవు ట్రాన్సుమిటర్లు

పాట్నా, లక్నోలలో

అక్టోబరు 2 వ తేదీన ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెం 30

పాట్నా, లక్నోలలో ఒక్కొక్క కొత్త మీడియంవేవు ట్రాన్సుమీటరు 1963 అక్టోబరు 2 వ తేదీన నెలకొల్పుతారు. పాట్నాలో నెలకొల్పే కొత్త ట్రాన్సుమీటరు ప్రసారముచేసే కార్యక్రమాలను 200 మీటర్ల పైనా, లక్నో ట్రాన్సుమీటరు ప్రసారంచేసే కార్యక్రమాలను 227.3 మీటర్ల పైనా వినవచ్చు. ఈ రెండు కేంద్రాలూ వివిధ భారతి కార్యక్రమాలను రిలే చేస్తాయి. ఈ రెండిటితో నగర ప్రజలు వివిధభారతి కార్యక్రమాలను వినడానికి నెలకొల్పిన మీడియం వేవు ట్రాన్సు మిటర్ల సంఖ్య పదిహేడు కాగలదు,

రాయపూరులో కూడ అదేరోజున ఒక కొత్త ట్రాన్సు మిటర్‌ను నెలకొల్పుతారు. ఇందోరు భోపాల్ రేడియో కేంద్రానికి అది సహాయక కేంద్రంగా పనిచేస్తుంది. సహాయక కేంద్రాలలో యిది ఏడవది. ఇది ప్రసారంచేసే కార్యక్రమాలను 306 1 మీటర్ల పై వినవచ్చును.

వివిధ భారతి కార్యక్రమాలు

అక్టోబర్ 2వ తేదీనుండి ప్రసారకాలం పొడుగింపు

న్యూఢిల్లీ, సెప్టెం 30

ఆకాశవాణి లలిత వినోద కార్యక్రమం- వివిధ భారతి- ప్రసారం పారిశ్రమిక దినమైన 1963 అక్టోబరు 2వ తేదీ నాటికి ఆరేండ్లు పూర్తవుతాయి.

1957లో అతిస్వల్ప ప్రసార కాలంతో ప్రారంభమయిన ఈ కార్యక్రమం అక్టోబరు 2 నుండి 12న్నర గంటల సేపు ప్రసారాల క్రింద ప్రసారమవగలదు. ఈ కార్యక్రమం బహుజనాదరణ పొందింది.

బొంబాయి, మద్రాసులలోని రెండు శక్తివంతమయిన పూర్తువేవు ప్రసారక యంత్రాలకు తోడు, ప్రముఖ నగరాలలో నెలకొల్పిన 14 మీడియంవేవు ప్రసారక యంత్రాలద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేస్తున్నారు. మీడియంవేవు ప్రసారక యంత్రాల స్థాపన పథకం విస్తృతిచెందిన కొలదీ ఈ కార్యక్రమ ప్రసార కేంద్రాల సంఖ్య కూడా పెరుగుతుంది. భారతదేశం, ఆఫ్రికా దేశాలు, ఆసియాలోని యితర దేశాల నుంచి వివిధ భారత భాగాల నుంచి యిప్పుడు సాలీనా 8,00,000 లేఖలు వస్తున్నాయి.

ఈ కార్యక్రమ ప్రసారవేళలు నాలుగు కింద విభజింపబడ్డాయి. లలిత సంగీతానికి అన్ని ప్రసారాలలోనూ అత్యధిక ప్రాముఖ్యము యివ్వబడింది. మధ్యాహ్నపు ప్రసారం ముఖ్యంగా దక్షిణప్రాంత శ్రోతలకు వుద్దేశించబడింది. అందులో తెలుగు, తమిళ, కన్నడం, మలయాళంపాటలు ప్రసారమౌతున్నాయి. దేశంలోని యితర ప్రాంతాల సంగీతంకూడా కదంబ కార్యక్రమంలో ప్రతిరోజూ ప్రసారం చేస్తున్నారు.

అత్యవసర పరిస్థితిని గురించిన కార్యక్రమాలను కూడా వివిధభారతి ప్రసారం చేస్తుంది. "అజీకబాద్" అనే ప్రసంగం కార్యక్రమాన్నీ, రెండు హిందీ వార్తాప్రసారాలను రిలే చేయడంతోపాటు వివిధ అంశాలపై ప్రముఖ వ్యక్తుల ప్రసంగాలని వివిధ భారతి ప్రసారంచేస్తుంది. దేశభక్తి గీతాలను, జాతీయ గీతాలనుకూడా ప్రసారం చేస్తున్నారు.

వన్యమృగ సంరక్షణ 9వ వారోత్సవాలు

అక్టోబరు 1నుండి 7 వరకు దేశ వ్యాప్తంగా

న్యూఢిల్లీ, సెప్టెం 30

అక్టోబరు 1 నుంచి 7 వరకు దేశమంతటా తొమ్మిదవ వన్యమృగరక్షణ వారోత్సవాలు జరుగుతాయి. వన్యమృగాల ఊరేగింపులు, జంతుప్రదర్శన శాలలవద్ద ప్రత్యేక వేడుకలు, డాక్యుమెంటరీ చిత్రాల ప్రదర్శన మొదలైనవి ఈ వారోత్సవాల కార్యక్రమంలో ప్రధానాంశాలు. ఈ ఉత్సవాలు యేటేటా జరుగుతూనే వుంటాయి. దేశంలో వన్యమృగాలను రక్షించవలసిన ఆవశ్యకతను గురించి ప్రజలకు విశదపరచి ఆ విషయమై వారి దృష్టిని ఆకర్షించటానికే ఈఉత్సవాలను జరుపుతున్నారు.

ఈయేడు జరిగే ఈ ఉత్సవాలలో ప్రత్యేకమైన విశేషాలున్నాయి. దేశంలోని అడవులను రక్షిస్తామనీ, వాటిలోని నోరులేని జీవులను అక్రమంగా నాశనం చేయమనీ, ప్రజలు, విద్యార్థులు ప్రమాణం చేయటం ఈ యేడు ఉత్సవాల కార్యక్రమములో ప్రత్యేక అంశాలలో ఒకటి. ఆకాశవాణి ఢిల్లీ కేంద్రం అక్టోబరు 1నకేంద్రవ్యవసాయ మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్‌తో ఇంటర్వ్యూను, అక్టోబరు 3న వన్యమృగ రక్షణ కేంద్రాలను గురించిన శబ్దచిత్రాన్నొకదాన్ని [శ్రీఎం.కృష్ణన్ చేత] ప్రసారం చేస్తుంది. దేశంలో ఆకాశవాణి కేంద్రాలన్నీ ఈ కార్యక్రమాలను ప్రసారం చేస్తాయి. ఈ వారోత్సవాల సందర్భం ఆఖరిరోజున, అంటే అక్టోబరు 7న తంబి, తపాలాశాఖవారు ప్రత్యేక తపాలా బిళ్ళలను జారీచేస్తారు.

ఢిల్లీలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ జంతు ప్రదర్శనశాలవద్దఈఉత్సవాలను ప్రారంభిస్తారు.

ఈ ఉత్సవాలు జరిగే కాలములో ఢిల్లీలోని జంతుప్రదర్శనశాలను 12 సంవత్సరాల లోపల వయసుగల పిల్లలు, ప్రత్యేక విద్యాసంస్థలకు చెందిన వారు ఉచితంగా చూడవచ్చును. పథోజనలు కొద్ది మొత్తం రుసుము చెల్లించి దీనిని దర్శించవచ్చును. వన్యమృగ పరిరక్షణ, మొదలైన వాటికి సంబంధించిన డాక్యుమెంటరీ చిత్రాలు ప్రతిరోజూ సాయంత్రం ప్రదర్శిస్తారు. డబ్బు చెల్లించ నవసరం లేకుండానే వీటిని చూడవచ్చును.

వార్డు విభజనలో హరిజనులకు న్యాయం చేకూర్చాలి

ఏలూరు, సెప్టెం 30

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి మాజీ శాసన సభ్యులు శ్రీ నంబూరి శ్రీనివాసరావు యీరోజు మునిసిపల్ పరిపాలనా శాఖామాత్యులను కలుసుకొని ఒక మెమోరాండంను సమర్పించినారు.

అందులో ఏలూరు మునిసిపాసిటీ వార్డుల విభజనలో హరిజనులకు అన్యాయము జరుగకుండా చూడాలని జనాభా ప్రాపదికపై హరిజనులకు కనీసము 8స్థానాలు కావాలని ఏలూరునుదర్శించి మురికి వాడల యొక్క పరిస్థితులు మెరుగపరచాలని పేర్కొనిరి. మంత్రి మెమోరాండమును చదివి త్వరలో ఏలూరుదర్శిస్తుననియు వార్డు విభజనలో హరిజనులకు న్యాయము చేకూర్చెదనని అభయమిచ్చిరి.

రేపు సగరానికి

డా॥ లోహియా రాక

హైదరాబాద్, సెప్టెం 30

డా॥ రామమనోహర లోహియా (ఎం. పి, లోకసభకు ఎన్నికైన పిదప తొలి పర్యాయంగా నగరానికి ఎల్లుండి రానున్నారు. అక్టోబరు 2 సాయింత్రం సికింద్రాబాదు జనరల్ బజారులో ఒక సమావేశమందున, మరునాడు గురువారం సాయింత్రం ప్రకాశగిరి కోఠీలో మరో సమావేశమందునా ఆయన ప్రసంగిస్తారు. 4 వ తేదీన ఆయన మద్రాసు వెళ్తారు.

చెరుకు పంటఅభివృద్ధికి కొత్త పద్ధతులు

న్యూఢిల్లీ, సెప్టెం 30

జారములు హెచ్చుగా వున్న భూములలో పంచదార చెరుకు పెంచే పద్ధతిని గురించి, శీతల,అనావృష్టి ఉపఉష్ణ మండల ప్రాంతాలలో చెరుకు అంట్ల పెంపకం గురించి లక్నోలోని భారత పంచదార చెరుకు పరిశోధనా సంస్థ అరిముఖ్యమైన పరిశోధనలను సాగిస్తున్నది. చెరుకు రైతులకూ ఇతరులకూ తెలియని తెగులుపట్టి చెరుకు మొక్కలు పెరగకుండా నిరోధిస్తున్నదనీ, భూముల తత్వాన్ని పరిశీలించి ఈ తెగులును కనిపెట్టి నిరోధకచర్యలు తీసుకుంటే ఈ అరిష్టాన్ని నివారించవచ్చనీ ఆ సంస్థలోని పరిశోధకులు కనుగొన్నారు. ఈ సంస్థ కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యం క్రింద పనిచేస్తున్నది. చెరుకు వ్యవసాయానికి అవసరమైన పనిముట్లను కూడ ఈ సంస్థ రూపొందిస్తున్నది.

నిజామాబాద్‌లో ఒకని హత్య

(గోలకొండ పత్రిక విలేఖరి)

నిజామాబాదు, సెప్టెం 30

గత ఆదివారం నిజామాబాద్‌లోని హమాలివాడలో ఒకనిహత్య జరిగినది. ఈ హత్యకు కారణము పాతవి కొన్ని కక్షలు ఉన్నవని వినవస్తూ ఉన్నది. ఈ రోజు నిజామాబాదులో ఉద్రేకపరిస్థితి ఉండెను. మధ్యగా కట్లు తాళ్ళతో రెండు గ్రూపులు మధ్య కొట్లాట జరిగినది. పోలీసులకు ఇట్టి విషయము తెలిసిన వెంటనే వెళ్ళి దర్యాప్తు జరిపి అనుమానము పయిన ఐదుగురిని రిమాండ్ చేసినట్లు తెలుస్తున్నది. నేడు శవమును అనుపత్రిలో పరీక్ష చేయగా గుర్తుగా దెబ్బలు తగిలినట్లు తెలియవచ్చింది.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

టెండర్ నోటీసు

తేది: 27-9-63

ఈ క్రింది పనులకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రిజిష్టర్డు కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు కమీషనర్‌కు అడ్రసుచేస్తూ దిగువ సూచనలు చేసిన వారికి 8-10-1963 సా॥ 3-00 గం. వరకు పంపవలెను. టెండర్లు అదేరోజు సా॥ 4-00 గం. తెరువబడును.

టెండర్లు పరిశుభ్రంగా అర్థమయ్యేటట్లు వ్రాయవలెను. తక్కువ టెండర్ అంగీకరించుటకు మున్సిపల్ కమీషనర్ బద్ధుడుకాడు. టెండర్ షెడ్యూళ్ళను హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ట్రెజరీ సెక్షన్ నుండి పొందవచ్చును.

వరుస సంఖ్య	పని పేరు	అంచనా పైకం	డిపాజిట్ పైకం 2½%	పూర్తిచేయవలసిన గడువు
1	రాజేంద్రనగర్ కాలనీలో అస్ఫాల్టురోడ్ నిర్మాణం.	17,640/-	441/-	3 నెలలు
2.	పైగా మరీ స్కూల్‌నుండి మోతిమార్కెట్ కార్నర్ రోడ్‌కు సి.సి రోడ్ నిర్మాణం.	8,600/-	215/-	,,
3.	లిగంపల్లి సి.ఐ.బి. క్వార్టర్స్‌వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణం.	7,250/-	181/-	,,
4.	చిక్కడపల్లిలో మైసయ్య సందులో సి.సి.రోడ్ పొడిగించుట.	5,000/-	125/-	2 నెలలు
5.	లింగంపల్లిలో కర్నాటక్ లైబ్రరీ సమీపమున సి.సి. రోడ్ పొడిగించుట.	4 880/-	122/-	,,
6.	చిక్కడపల్లిలో శ్రీ జయచంద్ర సందులో సోప్ ఫ్యాక్టరీవద్ద సి.సి. రోడ్ పొడిగించుట.	4,000/-	100/-	,,
7.	చిక్కడపల్లిలో శ్రీ తుంద్రయ్య సందులో సి.సి. రోడ్ పొడిగించుట.	4,000/-	100/-	,,
8.	చిక్కడపల్లిలో శ్రీసత్యయ్య సందులో సి.సి. రోడ్ పొడిగించుట.	4,000/-	100/-	,,
9	లింగంపల్లిలోని నాగార్జునసాగర్ బోర్డు ఆఫీసుకు ఆనుకొని సి.సి. రోడ్ నిర్మాణం.	3,790/-	95/-	,,
10.	దీపక్ మహల్ వద్ద సి.సి. రోడ్ నిర్మాణం.	3,790/-	95/-	,,

(రాయ్ షంషీర్ బహాదుర్)
సిటీ ఇంజనీర్,
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

నేడే చూడండి నేడే చూడండి

రవీంద్రన్ ప్రొడక్షన్స్
లక్షాధికారి

తా॥ ఎన్. టి. రామారావు,
కృష్ణకుమారి, రేలంగి, గిరిజ.
దర్శకత్వం:
వి. మధుసూదనరావు
సంగీతం: టి. చలపతిరావు
సాగర్ హైదరాబాద్
ప్యారడైజ్ సికింద్రాబాద్
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00 మరియు 9 30.
—వాణి రిలీజ్.

4-10-63 శుక్రవారం ఉ॥ 11-30 కు గొప్ప విడుదల
తెలుగునాడు నడిగడ్డన జగ్గయ్యపేట దగ్గర పెనుకంచి ప్రోలులో
త్యాగధని అయి పేరంటాలుగా వెలసిన తెనుగు వనిత ధన్యజీవిత గాథ
గోకుల్ ప్రొడక్షన్స్:
తిరుపతమ్మ కథ

నిర్మాత: డి. కృష్ణమూర్తి
దర్శకత్వం: బి.ఎస్. నారాయణ
సంగీతం: పసుమర్తి
తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, గుమ్మడి, రాజసులోచన హేమలత, సూర్యకాంతం, మిక్కిలినేని, చదలవాడ.
కమల్ హైద్రాబాద్
రాజేశ్వర్ సికింద్రాబాద్
శుక్ర, శని, ఆది 4 ఆటలు: ఉ॥ 11-30, 2-30, 6-00, 9-30.
మరియు శ్రీ రామ - వరంగల్.
(శుక్ర, శని, ఆది 4 ఆటలు)
—పూర్ణా పిక్చర్స్ విడుదల.

ఎంతో కాలమునుండి ఎదురుచూస్తున్న చిత్రం:
రేపు మధ్యాహ్నం 12-30 కు మ్యాట్నీతో విడుదల
దేశస్వాతంత్ర్యంకోసం పోరా